
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 19, డిసెంబర్ 2024 | 16 పేజీలు



16లో...

## తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు




# ప్రయోగాలకు.. నిధులు మంజూరు

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** ఇంటర్మీడి యట్ విద్యార్థులకు ప్రయోగాలు నిర్వహించేందుకు మెటీరియల్ లేక కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయకపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు. వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించాలి. ఆయా కళాశాలలో ఉన్న ప్రయోగశాలలో విద్యార్థులకు ఉపయోగపరీక్షలపై అవగాహన కల్పించాలంటే మెటీరియల్ అవసరం. ఈ క్రమంలో ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మెటీరియల్ కొనుగోలు నిమిత్తం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 31 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, నల్లగొండ జిల్లాలో 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఉన్నాయి. ఒక్కొక్క కళాశాలకు 25 వేల రూపాయల చొప్పున ప్రయోగాలకు సంబంధించి మెటీరియల్ కొనుగోలుకు ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 1,75,000 రూపాయలు, నల్లగొండ జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 3,25,000 రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 11

- రూ .7,75,000 మంజూరు
- ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల
- సిలబస్ పూర్తిపై దృష్టి సారించిన



# పెన్షన్ పెంపు.. ఇంకెప్పుడో..?

## అవ్వలకు తప్పని ఎదురుచూపులు

**-అటకెక్కిన కొత్త పెన్షన్‌ల మంజూరు**

**భువనగిరి, ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు పెంచుతామన్న పెన్షన్‌ల పెంపు ప్రక్రియ ఏడాదిగా ఎదురుచూపులకే పరిమితం అయ్యింది. నిలువ నీడ లేని నిరుపేద లబ్ధిదారులకు చేయూత అందించాలనే లక్ష్యంతో పెన్షన్‌ల పంపిణీ ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి గత ఏడాది కాలంగా కొత్త పెన్షన్‌లు మంజూరుకు బ్రేకులు పడడంతో నిత్యం అనేక మంది లబ్ధిదారులు కొత్త పెన్షన్‌ల మంజూరు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,01,343 మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెల సుమారుగా రూ. 25.40కోట్ల నిధులను పెన్షన్‌ల లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం వృద్ధాప్య, వితంతు, చేనేత, గీత, ఒంటరి స్త్రీలు, బోధకాలు పెన్షన్ లబ్ధిదారులకు నెలకు

2 లో..

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

# పకడ్బందీగా చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**విధులపట్ల నిర్లక్ష్యం వహించిన ఎంపిడివోకు సోకాజ్ నోటీస్**



**చింతపల్లి, డిసెంబర్18, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుల పరిశీలన పకడ్బంధీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను

2 లో..

# సర్వేల్ గురుకులంలో దారుణం

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

దేశానికే ఆదర్శ గురుకుల పాఠశాల అయిన సర్వేల్ గురుకులంలో బుధవారం దారుణం చోటు చేసుకుంది. పాఠశాలలో వంట



2లో...

- ప్రిన్సిపల్ నిర్లక్ష్యంతో రాగి జావలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు
- ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి : బిఆర్ఎస్ నేత అందోజు

## ప్రయోగాలకు నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 2,75,000 రూపాయలు మంజూరు చేశారు. మొత్తం 7,75,000 రూపాయలు మంజూరయ్యాయి. ఈ నిధులతో ప్రయోగాలకు కావలసిన పరికరాలు రసాయనాలు కొనుగోలు చేయనున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారులు ప్రధాన ఆచార్యులను ఆదేశించారు. కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసి ప్రయోగాలు విద్యార్థులతో చేయించాలని సూచించారు. వృక్ష, జంతు శాస్త్రాలతో పాటు భౌతిక, రసాయనిక శాస్త్రాలకు సంబంధించి ప్రయోగాలను విద్యార్థులతో చేయిస్తారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు నిర్ణయించిన మేరకు విద్యార్థులతో ప్రయోగాలు ప్రయోగశాలలో చేయించటం లెక్చరర్ల బాధ్యత. ఇంటర్ వార్షిక పరీక్షల్లో వచ్చే మార్కులకు ప్రాక్టికల్ మార్కులు కలపనున్నందున ఈ ప్రయోగాల మార్కులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ క్రమంలోనే విద్యార్థులకు ప్రయోగాలు చేయించేందుకుగాను ప్రభుత్వము మెటీరియల్ కొనుగోలుకు నిధులు విడుదల చేసింది. కొన్ని సంవత్సరాలుగా ప్రయోగాల మెటీరియల్ కొనుగోలుకు నిధులు మంజూరు కాకపోవడంతో ఇబ్బందులు పడ్డ విద్యార్థులు ప్రస్తుతం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ తరగతులను బోధించే లెక్చరర్లు కూడా హర్షం ప్రకటిస్తున్నారు. గత సంవత్సరం నుంచి ఇంగ్లీష్ సబ్జెక్టులో కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రాక్టికల్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. మార్చి 5వ తేదీ నుంచి థియరీ వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు షెడ్యూల్ను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో లెక్చరర్లు ఈ నెలాఖనాటికి సిలబస్ లను పూర్తిగా వించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ థియరీ వార్షిక పరీక్షలు మార్చి 5న ప్రారంభమవుతాయి. మార్చి 25న పరీక్షలు పూర్తి కానున్నాయి. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము సైన్స్ విద్యార్థులకు ఫిబ్రవరి మూడు నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వము షెడ్యూలు ప్రకటించింది. వచ్చే జనవరి 29న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ జనవరి 31న నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము మార్చి ఐదున ద్వితీయ సంవత్సరము మార్చి 6న పరీక్షలు ప్రారంభించేలా ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ ప్రకటించి విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు మెరుగైన ఫలితాల సాధనకై ఫోకస్ పెట్టారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను మంచిగా ఇంటి వద్ద చదివించాలని సూచిస్తున్నారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు కూడా కళాశాలలను తనిఖీలు చేస్తూ లెక్చరర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచిస్తున్నారు. కళాశాల ప్రారంభ సమయానికి ముందు కళాశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నందున జనవరిలోనే ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రధాన ఆచార్యులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలంటే నాణ్యమైన విద్యాబోధన అందించడం తోపాటు సౌకర్యాలను కల్పించాలి. ఈ క్రమంలోనే ప్రభుత్వము అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

## సర్వేల్ గురుకులంలో దారుణం..

(మొదటి పేజీ తరువాయి..)



మనిషి లేని సమయంలో ప్రిన్సిపల్ 8వ తరగతికి చెందిన గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్‌తో రాగి జావ తోటి విద్యార్థులకు సర్వీస్ చేయిస్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు వేడి వేడిగా ఉన్న జావ కాళ్లపై పడటంతో తీవ్రంగా కాలిపోయాయి. గుట్టు చప్పుడు కాకుండా హైద్రాబాద లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయిసున్నారు. కాగా సర్వేల్ గురుకుల ప్రిన్సిపల్ నిర్లక్ష్యం మూలంగానే విద్యార్థి తీవ్రంగా కాలిన గాయాలకు గురయ్యాడని, వెంటనే ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని, కాలిన గాయాలతో బాధపడుతున్న విద్యార్థికి పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో తరచుగా ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు వివిధ రకాలుగా అస్వస్తతకు గురయ్యారన్నారు.

# బిజెపి పాలనలో రాజ్యాంగానికి ముప్పు



**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు**

**సత్తుపల్లి డిసెంబరు 18 ప్రభాతవార్త**

కేంద్రంలో బిజెపి పాలన వల్ల 75 సంవత్సరాల చరిత్ర గల భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్ల గలుగుతుందని సిపిఎం జాతీయ నాయకులు పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఆ పార్టీ 22వ జిల్లా మహాసభలు కు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై పై విధంగా అన్నారు. ఈ సభలకు ముందుగా పట్టణంలోని స్వర్గీయ రావి వీరా వెంకయ్య భవనం నుండి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు నాయకులు వందలాదిగా పట్టణంలో డప్పు వాయిద్యాలు కోలాటం నుత్యాలు ప్రదర్శన చేసుకుంటూ సభాస్థలకే చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బివి రాఘవులు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశాన్ని రక్షించుకున్నామని బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చి బిజెపి కేంద్రంలో మత తత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తు ందని ఆయన దుయ్యబట్టారు. పేదల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం పరిశ్రమలన్నీ కార్పొరేట్ శక్తులుగా ఉన్నటువంటి ఆదాని లకు దోషి పెడుతున్నారని రాఘవులు ఆరోపించారు. జెమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదకరమని దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పాలన కోసమే మోడీ ఈ జమిలి ఎన్నికల తెరపైకి తీసుకొస్తున్నారని రాఘవులు దుయ్యబట్టారు. ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఎం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాల్లో పార్టీ మహాసభ లు నిర్వహిస్తున్నామని పార్టీ భవిష్యత్తులో తీసుకోవలసినటువంటి నిర్మాణాత్మ కమైనటువంటి విధానాలపై తీర్మానాలు చేయటం జరుగుతుం దని ఆయన అన్నారు. కేంద్రంలో రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపిని గద్దె దించడానికి గత ఎన్నికల్లో కాంగ్రెస్తో చేతులు కలిపామని ఈసందర్భంగా తమ్మినేని గుర్తు చేశారు. కేంద్రంలో నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతుల్ని ఇబ్బంది పెట్టడానికి బిజెపి ప్రయత్నాన్ని సాగనివ్వలేదని ఆయన అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ సాయిబాబా పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర, జిల్లా, నలుమూల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## పెన్షన్‌ల పెంపు ఇంకప్పుడో ..?

(మొదటి పేజీ తరువాయి..)

రూ.2,016 చెల్లిస్తుండగా, అదే దివ్యాంగులకు రూ.4వేల చొప్పున ప్రతి నెల పంపిణీ జరుగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు దివ్యాంగులకు రూ.6వేల పైచిలుకు పెంచి ఇవ్వడంతో పాటు మిగిలిన పెన్షన్ లబ్ధిదారులకు రూ.2,016 నుంచి, రూ.4,016కు పెంచి ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన హామీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిపోతున్నా పెన్షన్‌ల పెంపు కార్యక్రమం వైపు అడుగులు పడకపోతుండడంతో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో అయినా పెన్షన్‌ల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందేమోనని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాగా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ ఇంటి యజమాని చనిపోతే తక్షణమే మృతుని భార్యకు వితంతు పెన్షన్‌లను జీవోఎంఎస్ నెంబర్ 31 ద్వారా మంజూరు ప్రక్రియకు పచ్చజెండా ఊపినా అదే ఇతర పెన్షన్‌లు పొందుతూ ఇంటి యజమాని చనిపోతే వారి కుటుంబసభ్యులకు పెన్షన్‌లు మంజూరు చేయడానికి నిబంధనలు అడ్డు వస్తుండడంతో ఏడాది కాలంగా వితంతు పెన్షన్‌ల కోసం ధరఖాస్తులు చేసుకుని నిత్యం అనేక మంది లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోవడంతో విసిగివేసారిన లబ్దిదారులు ప్రతి సోమవారం జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో లిఖిత పూర్వకంగా విన్నపాలు చేసుకుంటూనే ఉన్నారు. అయినా ఆసరా పెన్షన్‌ల బాధితులకు పెన్షన్ మంజూరి దరి చేయడం లేదు. ప్రభుత్వం ఒకవైపు పెంచుతామన్న పెన్షన్ డబ్బుల ప్రక్రియకు పచ్చజెండా ఊపకపోవడమే కాకుండా గత ఏడాది కాలంగా అర్హులై ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు కొత్త పెన్షన్‌ల మంజూరుకు అనుమతి ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర కన్నీళ్ళ పర్యంతం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన పెన్షన్‌ల పంపిణీ ప్రక్రియతో పాటు పెంచుతామన్న పెన్షన్ డబ్బుల ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పకడ్బంధీగా చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు.బుధవారం కలెక్టర్ చింతపల్లి మండలం ఘసిరాం తండా,నసర్లపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ధరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి అక్కడ వివరాలు నమోదు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఇంటి ధ్రువపత్రాల వివరాలపై ఆరా తీశారు.అప్లోడ్ చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.సిబ్బందికి యాప్‌పై ముందే అవగాహన కల్పించకపోవడం,సర్వేపై గ్రామంలో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వకపోవడంపై ఎంపిడివోపై ఆగ్రహం వ్యక్తం చేసి సోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల ధరఖాస్తుల పరిశీలనకు వచ్చిన సర్వే బృందాలకు గ్రామాలలో ప్రజలు సహకరించాలని ,సంబందిత ధ్రువ పత్రాలను సిద్దంగా ఉంచుకోవాలని అన్నారు.సర్వే అనంతరం ఎప్పటికప్పుడు వివరాలను అప్లోడ్ చేయాలని సర్వే బృందాలకు సూచించారు.ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకోనివారు ఎంపిడివో ,మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ మండలంలోని నరసర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుల సర్వేను పరిశీలించారు. ధరఖాస్తు దారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుల పరిశీలనకు సంబందించి ఏవైనా సందేహాలు తలెత్తతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442కు ఫోన్ చేయాలని సూచించారు.అదేవిదంగా అధికారులు , మండల ప్రత్యేక అధికారులు సిబ్బంది సైతం ధరఖాస్తులకు సంబందించి తమ సందేహాలను ఈ నెంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, సర్వే బృందాలు,తదతర అధికారులు ఉన్నారు.

# ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా బార్డర్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 18:** ఇతర రాష్ట్రాల నుంచి సన్నధాన్యం రాకుండా బార్డర్ చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేశామని పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు మూడు షిఫ్టులలో బార్డర్ల వద్ద పనిచేస్తున్నారని నల్లగొండ డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ లోని బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా అనుముల మండలంలోని హాలియా, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు పూర్తి అయ్యేంత వరకు ఇతర రాష్ట్రాల నుంచి సన్న ధాన్యం రాకుండా బార్డర్లలో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టామని నాలుగు శాఖల అధికారులు మూడు షిఫ్టులుగా విధులు నిర్వహిస్తున్నారని విధుల్లో నిర్లక్షయం వహించిన వారిపై ఉన్నతాధికారులకు సిఫారసు ద్వారా చర్యలు ఉంటాయన్నారు. విధుల్లో ఉండాల్సిన ఏఈఓ దేవా ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్వాజరయ్యారని నిర్లక్షయంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ట్రేడర్లు ఎవరైనా సన్న ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాలలో పోసినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని వారికి సహకరించిన కొనుగోలు కేంద్ర నిర్వాహకులను కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా యాప్ రూపొందించి సాగు విస్తీర్ణం వివరాలు అందుబాటులో ఉన్నాయని, ఆ రైతులకు మాత్రమే ఓపిఎంఎస్ వర్తి స్తుందన్నారు. అదేవిధంగా సన్న ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎర్రపురి



కోస ఉపయోగించాలని నిబంధనలు ఉన్నాయని అయినా పరి శీలనలో తెల్లపురి కోస కుట్టడంతో వారిపై ఆగ్రహం వ్యక్తపరిచారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,91,858 టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని 34,879 మంది రైతులు నుంచి కొనుగోలు చేశామని ఆ రైతులకు 433 కోట్ల రూపాయలు చెల్లించి నట్లు తెలిపారు. అదేవిధంగా 40,150 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని 8, 450 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని అందులో సన్నధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 14.50 కోట్ల రూపా యలను, బోనస్ రూపంలో క్వింటాకు 500 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ నిరంతర పర్యవేక్షణలో వేగ˘వంతంగా కొనుగోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట పెద్దవూర డి టి సి ఎస్ ముక్తార్, పిఎసిఎస్ కొత్తపల్లి సీఈవో సత్యం తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### యడమ సుమతమ్మ..

*కొండమల్లెపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 18*

అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో యడమ సుమతమ్మ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు ఇచ్చే వేతనాలు అవగింజ అంత అయితే చెప్పే పని మాత్రం చెంతాడు అంత పని భారం ఎక్కువై ఉద్యాగాలు చేయలేక రాజీనామా చేస్తే ఇల్లు గడవక ఏ ప్రభుత్వం వచ్చిన మన బతుకులు మారవు అని ఒక్కొక్క టీచర్ ఆయాలు భయం తో తనువులు చాలిస్టుస్తున్నారు అయినా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు ఆమె అన్నారు చనిపోయిన టీచర్ కు గాని ఆయాకు గాని ఎలాంటి బెన్ఫిట్స్ అందడం లేదు 45 సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు హెల్త్ కార్డులు లేకపోవడం చాలా బాధాకరం అయిన విషయం, మినీ టీచర్లకు వేతనాలు పెంచారు కానీ వారికి పాత జీతాలే వేస్తున్నారు తొందరగా దీనికి పరిష్కార మార్గం చూపించాలి మెనూ చార్జీలు పెంచాలి ప్రతినెల వేతనాలు రావడం లేదు వాటిని వెంటనే ఇవ్వాలని మరియు అంగన్వాడి సెంటర్లకు ఇచ్చే సరుకులు మరియు నాణ్యమైన కోడిగుడ్లు ఇవ్వాలి అంగన్వాడి సెంటర్లలో ఫుడ్ గ్యాబ్ లేకుండా ఫుడ్ అందించాలి గత ఆరు నెలల క్రితం రిటైర్డ్ అయిన టీచర్లు మరి ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ లకు 2 లక్షల రూపాయలు ఆయాలకు 1 లక్ష రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతున్నాం. 2 ఫోన్స్ పనిచేయడం లేదు టాప్స్



వచ్చేవరకు టీచర్ల మీద ఒత్తిడి తీసుకు రావద్దని కోరుతున్నాం.రొండు యాపులు కలిపి ఒకే యాప్ చేసి పనిబారం తగ్గించాలి 1) రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ వెంటనే ఇవ్వాలి. పెన్షన్ తొందరగా వచ్చే విధంగా చూడాలి. 2) ఖాళీగా ఉన్న టీచర్ మరియు ఆయాల పోస్టులను భర్తీ చేయాలి. 3) ఆయాలకు టీచర్లగా ప్రమోషన్ ఇచ్చినప్పుడు అర్హులు అయిన టీచర్లకు పరీక్ష లేకుండా సూపర్వైజర్ ప్రమోషన్లు ఎందుకు ఇవ్వరు అని ఆమె ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి పరీక్ష లేకుండా సూపర్వైజర్ పోస్టు ఇవ్వాలి 4) ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి. 5) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా టీచర్ కు 26,000 ఆయాకు 18000 వేతనాలు ఇవ్వాలి. 6) పెండింగ్ లో ఉన్న ఆరోగ్యలక్ష్మి బిల్లులు, ఈవెంట్ బిల్లులు, గ్యాస్ బిల్లులు, మరియు ఇంటి అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. 7) ఇప్పటికే పని చేస్తున్న ఆయాలకు వయస్సుతో నిబంధన లేకుండా ప్రమోషన్లు కల్పించాలి 8) ఈ కార్యక్రమంలో కోట్ల శోభ రాధికా జ్యోతి అనురాధ నిర్మల భాగ్యమ్మ శాంతబాయి పాల్గొన్నారు

# తిమ్మాయిపాలెంలో గ్రామ సభ

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 18 :*



మండల పరిధిలోని తిమ్మాయిపాలెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా పైలెట్ ప్రాజెక్ట్ టీం. 04 లీళివీ మధుసూదన్ రెడ్డి గ్రామ సభలో మాట్లాడుతూ అతి త్వరలో అసైన్ మెంట్ కమిటీ ద్వారా మీకు పట్టాలు అందిస్తామన్నారు. ఏదన్నా తప్పులు ఉన్నా దరఖాస్తు ఇచ్చి, సరిచేసుకోవాలని రైతులకు సూచిం చారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సత్యనారాయణ కాంగ్రెస్ యువ నేత మేరావత్ మునినాయక్ నాగేందర్ నాయక్, హనుమా నాయక్ బిచ్యాలు నాయక్ రామారావు సామ్య, దస్రు అంజయ్య, స్వామి నాయక్, రతన్ బాలు హతిరాం, జింతా చినేష్ జూనియర్ అసిస్టెంట్ వినోద్ ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాట బాటలో నడిచేది ఎర్రజెండా

### : మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య

*పెద్దవూర, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*



ప్రజల పక్షాన పోరాట బాటలో నడిచేది ఎర్రజెండానే అని మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. బుధవారం పులిచర్ల గ్రామంలో సీపీఎం పార్టీ నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నడుపుతూ ముందుకు సాగేది సీపీఎం పార్టీనేనన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం నిరంతరం కృషి చేసే పార్టీ సీపీఎం పార్టీ అన్నారు. ఈ నతూన కమిటీలో చాట్ల వెంకటయ్యను ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా హనుమంత్ పర్వతాలు, ఖాసీం, ఆంజ నేయులు, ఎస్కే సైదులు, జి.కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తిరుపతిలో కల్మలచెరువు వాసి గుండెపోటుతో మృతి

*గరిడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన తుమ్మ కుమ్మ సైదులు (60) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం తిరుపతిలో మృతి చెందారు. రెండు రోజుల క్రితం దైవ దర్శనం కోసం వెళ్లిన సైదులు తిరుగు ప్రయాణంలో తిరుపతి రైల్వే స్టేషన్లో నారాయణాద్రి ఎక్స్ప్రెస్ రైల్లో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గుండె నొప్పి వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు తిరుపతి రైల్వే పోలీసులు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగా ఈ విషయాన్ని మృతుడి కుటుంబానికి స్థానిక పోలీసులు సమాచారాన్ని అందించారు. చనిపోయిన సైదులు వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంతో రైల్వే పోలీసులు సమాచారాన్ని అందించగలిగారు. సైదులుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తిరుపతి నుంచి మృతదేహాన్ని తీసుకు వచ్చేందుకు కల్మలచెరువు మాజీ సర్పంచు మూలగుండ్ల విజయ సీతారామరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు.

## యువతి ఆదృశ్యం

### ఎవరికి చెప్పకుండా ఇంటినుండి వెళ్ళిపోయిన అనూష

*నార్కట్పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బాకి అనూష (25) సంవత్సరాల యువతి ఈ నెల 16న ఇంట్లో ఎవరికి చెప్ప కుండా వెళ్ళిపోయింది. కుటుంబ సభ్యులు తమకు తెలిసిన అన్ని చోట్ల వెతికినా ఫలితం లేకపోవడం తో నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరికైనా తన ఆచూకి తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు.


**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ అగు 1) కొప్పు రవి తండ్రి నర్సింహ్మా, 2) ఎరుకలి దేవేందర్ తండ్రి నర్సింహ్మా మరియు 3) కోంద్ర జగన్ తండ్రి లేట్ రాములు గార్లు 1) నూనె చిట్లమ్మ భర్త లేట్ వెంకటయ్య, 2) తేలుకుంట్ల శైలజ భర్త రవి మరియు 3) సపావట్ శ్రీను తండ్రి సాదు గార్లు పట్టేదార్లు అయిన భూమి సర్వే నంబర్లు 253/3, విస్తీర్ణం 1-05 గుంటలు, 314/4-2/1/2, విస్తీర్ణం 0-09 గుంటలు, 314/3/1, విస్తీర్ణం 0-31 గుంటలు మరియు 314/4-2/2, విస్తీర్ణం 1-08 గుంటలు, మొత్తం విస్తీర్ణం 3-13 గుంటల భూమి తూర్పుపల్లి గ్రామం, దేవరకొండ మండలం, నల్లగొండ జిల్లాకు చెందిన దాన్ని కొనుగోలు నిమిత్తం ఘననీయమైన పైకం చెల్లించి ఉన్నారు. కావున సదరు భూములపై ఎవరైన ఎలాంటి సంబంధం లేదా ఆక్షేపణలు ఉన్న యెడల వారం రోజులలోపు ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధారాలతో సంప్రదించగలరు. లేనిచో నా క్లయింట్స్ రిజిస్ట్రేషన్ వ్యవహారాలు పూర్తి చేసుకొని పైన తెలిపిన భూములపై సర్వ అధికారాలు పొందుతారు. ఈ తర్వాత వచ్చే అభ్యంతరాలు చట్టం దృష్టిలో చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.

ఇట్లు
**మిరియాల జగన్**
**S. నాగరాజు**
న్యాయవాదులు
ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా,
సెల్: 9951034135

**బహిరంగ ప్రకటన**

ఈ ప్రకటన ద్వారా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ అయిన శ్రీ గిరి యాదయ్య తండ్రి బాబయ్య గారు 1) అచ్చన రమేష్ తండ్రి బుగ్గయ్య మరియు 2) అచ్చన మంజుల భర్త రమేష్ గార్లు పట్టేదార్లు అయిన భూమి యొక్క సర్వే నంబర్లు 152/1/1, AC. 0-01 గుంటలు, 152/1/3, AC. 1-19.5, 152/1/2, AC. 0-191/2 గుంటలు, 152/362A, AC. 1-00 గుంటలు, మొత్తం విస్తీర్ణం 3-00 భూమి దాసరి నేమలిపూర్ గ్రామం, గుండ్లపల్లి మండలం, నల్లగొండ జిల్లాకు చెందిన దాన్ని కొనుగోలు నిమిత్తం ఘననీయమైన పైకం చెల్లించి ఉన్నారు. కావున ఏఎవరైన వ్యక్తులు ఎలాంటి అభ్యంతరాలు లేదా ఆక్షేపణలు ఉన్న వారం రోజులలోగా ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత పత్రాలతో సంప్రదించగలరు. లేనిచో నా క్లయింట్ రిజిస్ట్రేషన్ వ్యవహరాలు పూర్తి చేసుకొని పైన తెలిపిన భూములపై సర్వ అధికారాలు పొందుతారు. ఆ తర్వాత వచ్చే అభ్యంతరాలు చట్టం దృష్టిలో చెల్లనేరవని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.

ఇట్లు
**మిరియాల జగన్**
**S. నాగరాజు**
న్యాయవాదులు
ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా,
సెల్: 9951034135

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి





## పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### నడిగూడెం స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త.** పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎస్పి కి మునగాల ది। రామకృష్ణా రెడ్డి, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపినారు. ముందుగా స్టేషన్ అవరనంలో మొక్కలు నాటారు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, జిల్లాకు ఇటీవల వచ్చిన నూతన పోలీసు సిబ్బందిని జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగినదని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పోలీసు సేవలు అందించాలని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు, రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై నిఘా ఉంచాలి ఆదేశించారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికపపుడు పరిష్కరించాలి అన్నారు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల యందు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, దిది కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ఎస్పి వెంట మునగాల ది। రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, మండల శీ। అజయ్, దీదిళితీ శీ। యాకూబ్, ఎస్పి సీసీ సందీప్, దీదిళితీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి ఉన్నారు.

# అమీనాబాద్‌లో నూతన డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

### గ్రామీణ ప్రజలకు అందుబాటులో డయాగ్నటిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**అనంతగిరి డిసెంబర్ 18 ప్రభాత వార్త:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామం బస్టాండ్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సూర్య డయాగ్నస్టిక్స్ కేంద్రాన్ని రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి తోపాటు మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. షుగర్, రక్త, తదితర పరీక్షల కోసం ప్రజలు కోదాడ పట్టణ కేంద్రానికి వెళ్లకుండా స్థానిక గ్రామంలోనే డయాగ్నొస్టిక్ సెంటర్ ను ఏర్పాటుచేసి ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించారని తెలిపారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడం కోసం ఈ డయాగ్నస్టిక్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇలాంటి సౌకర్యాలు అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలు త్వరితగతిన ఆరోగ్య పరీక్షలు చేసుకునే అవకాశం పొందాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శ్రీ సూర్య డయాగ్నస్టిక్స్ కేంద్రం నిర్వాహకులు అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ యువత అధ్యక్షులు డేగ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ అంబటికర్ర శ్రీను, అహ్మదాబాద్ మాజీ సర్పంచులు ముత్తినేని కోటేశ్వరరావు, చిలకమూడి విశ్వేశ్వరరావు, సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, ధారావత్ సైదులు, ముస్తఫా, కోదాడ పట్టణ సిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గూగుల్ సురేష్, డాక్టర్ ప్రణీత్ గుప్తా, అంబటికర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

*కోదాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగలు అన్నారు. ఈనెల 13 నుంచి కోదాడ నియోజకవర్గంలో మాదిగలను చైతన్యపరిచేందుకు చేపట్టిన బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా బుధవారం పట్టణంలో అంబేద్కర్ కాలనీ నుండి భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 19న జరిగే మాదిగల గర్జన సభకు గ్రామస్థాయి నుండి మాదిగలంతా ఐక్యమై తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, కౌన్సిలర్ గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, గంధం పాండు, రంగయ్య, పిడమర్తి బాబురావు, ఏర్పుల శ్రావణ్, విజయభాస్కర్, ముక్కంటి, వెంకటనారాయణ, కందుకూరి నాగేశ్వరరావు, స్వామి, ప్రసాద్, కొత్తపల్లి నరహరి, పంది వెంకటి, వినయ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త** నడిగూడెం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. అధికారులు గ్రామాల్లో సర్వేను పరిశీలిస్తున్నారు. సూచనలు సలహాలు అంద జేస్తున్నారు. వేణుగోపాలపురంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. ప్రజా పాలనలో గ్రామానికి చెందిన 479 మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని యాప్ లో వారి వివరాలను నమోదు చేస్తున్నామని బుధ ారం నాటికి 62 మంది దరఖాస్తు దారుల వివరాలను నమోదు చే శా వ ం ని . ఈ నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేసా ్తమన్నారు.






## ఆదర్శ పాఠశాలలో బోధనకు దరఖాస్తు చేసుకోవాలి

*మునగాల డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ఆదర్శ పాఠశాలలో బోధనకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల పాఠశాల ప్రిన్సిపల్ సైదయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ కామర్స్ 9వ తరగతి సాంఘిక శాస్త్రం విద్యా బోధనకు పోస్ట్ కాళీ ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు ఎంకామ్ బీఈడీ అర్హత కలిగిన వారు ఈ నెల 19 ,20 తేదీల్లో డెమో క్లాసు ద్వారా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

*మునగాల డిసెంబర్ 18 ప్రభాతవార్త*



వ్యవసాయ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ సీజన్లో ట్రాక్టర్లను పొలాల వద్ద ఉంచరాదన్నారు. పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్ లో బ్యాటరీలు విలువైన వస్తువులు తరచూ చోరీ గురవు తున్నాయి అన్నారు. ప్రతి రైతు గమనించి జాగ్రత్తలు పడి చోరీలు అరికట్టే విధంగా చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ఎవరి వస్తువుల పట్ల వారు కొంతమేరకు జాగ్రత్త ఉన్నట్లయితే దొంగతనాలను హరికట్టవచ్చు అన్నారు.

## నేడు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

*కోదాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నేడు పట్టణంలోని సిసిఆర్ పాఠశాల యందు నిర్వహించబడటానికి కావలసిన ఏర్పాట్లను, సర్వం సిద్ధం చేసినట్లుగా సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి. దేవరాజు , కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ బుధవారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కోదాడ హుజూర్నగర్ డివిజన్లకు సంబంధించిన ప్రదర్శనల రిజిస్టర్ రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మిగిలిన డివిజన్ల వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 1గంట నుండి కోకరికుల మ్ కార్యక్రమాల పోటీలు వ్యాసరచన, డిబేటింగ్ ,క్విజ్ నిర్వహించబడు నని తెలిపారు. వివిధ కమిటీలకు సంబంధించిన కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు ప్రదర్శనలకు సంబంధించిన విద్యార్థులతో గైడ్ టీచర్స్ సకాలంలో సి సి రెడ్డి పాఠశాలకు చేరుకోవాల్సిందిగా తెలిపారు.

## ముమ్మరంగా దేవాలయ నిర్మాణ పనులు

**నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త** నడిగూడెం మండలం, సిరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి ,సమేత శ్రీ రంగనాయక స్వామి స్వయంభు దేవాలయ పునర్నిర్మాణ పనులు గత కొంతకాలంగా ముమ్మరం గా సాగు తున్నాయి. ఎండోమెంట్ సహకారంతో 40 లక్షలు నిధులు మంజూరు కాగా, పనులు జరుగుతున్నాయని, చైర్మన్ తాళ్లూరు రమేష్ తెలిపారు. ధ్వజస్తంభం, పహరి ,ముఖద్వారం ,గాలిగోపురం ,కళ్యాణ మండపం నిర్మాణానికి, నిధులు మంజూరు చేయాలని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ, కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు, చైర్మన్ తాళ్లూరి రమేష్ కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

*మర్రిగూడ,డిసెంబర్18,(ప్రభాతవార్త:*



మండలంలోని యరగండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యశోద పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు ఆరు నెలల తరువాత చిన్నారులకు అనుబంధ ఆహారాన్ని పెట్టాలని సూచించారు.అదేవిదంగా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు వివ రించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రవణ్కుమార్,అంగన్వాడీ టీచర్లు రజిత,మమత, ఆశవర్కర్, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్


*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 18 :*



ఎస్ డి ఎఫ్ నిధుల నుండి అల్వాల గ్రామ పంచాయతీ లో రూ 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సామజిక వేత్త రామిరెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ పెంకీసు పాపి రెడ్డి ఎంపీటీసీ చిట్టేపు రామనరసమ్మ రాఘవ రెడ్డి తిరుమలగిరి చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాంపల్లి సైదులు గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్దులు మృతి పార్టీకి తీరని లోటు

*నార్కట్పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ మెరుగు పెద్దులు అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటని మాజి శాసన సభ్యులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు.బుధవారం పెద్దులు మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్నతనం నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై గత 40



సంవత్సరాలుగా పార్టీకి నమ్మినబంటుగా ఉండి నిబంధనల ప్రకారం పని చేసిన గొప్ప నాయకుడని అన్నారు.గతంలో సింగిల్ విండో డైరెక్టర్గా పోటీ చేసి అతి స్వల్ప తేడాతో ఓడిపోయారని అన్నారు.పెద్దులు మృతి పార్టీకి ప్రజాద్యమాలకు తీరనిలోటని అన్నారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజి కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, కొప్పు శ్రవణ్, దండు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన నడిగూడెం విద్యార్థులు

*నడిగూడెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలకు నడిగూడెంకు చెందిన విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నార్సింగ్ నందిని కబడ్డీ, నడిగూడెం కు చెందిన నాగవరపు రోహిత్ బ్యాట్మెంటన్ కు సెలెక్ట్ అయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్ పోటీలలో పాల్గొనేందుకు సెలెక్ట్ అయ్యారు. మండలానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు. గురుకుల పాఠశాల బాలిక నందిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ సిహెచ్. వాణి, ఉపాధ్యా యులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

*నాంపల్లి,డిసెంబర్18,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవా లయంలో గౌరు లలితయ్య-కవిత దంపతుల కుమారుడు గౌరు ప్రశాంత్ కన్యస్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి స్వామివారికి అభిషేకం నిర్వహించి పడి వెలిగించారు.అనంతరం స్వాములకు ,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి తల్లోజు నర్సింహ్మాచారి,ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, వైస్ చైర్మన్ వీరమళ్ల నాగరాజు,నాంపల్లి గురుస్వాములు శ్రీనివాసులు,పాల శ్రీను,గోలి గోపికృష్ణ, సంజీవ,నరేష్ ,సుదర్శన్, రమేష్, పరమేష్, లవయ్య, ఆనంద్,యాదమ్మ,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎం టవర్స్ అపార్ట్మెంట్ లో దొంగతనం

*మిర్యాలగూడ. డిసెంబర్18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం లోని రెడ్డీ కాలనీలోని ఎం ఎం టవర్స్ అపార్ట్మెంట్ లో దొంగతనం జరిగింది. ఒన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రమేష్ జీరాక్స్ మీ సేవా కేంద్రం నిర్వాహకుడు అప్పన్న రమేష్ కుటుంబం అపార్ట్మెంట్ లోని 204ఫ్లాట్ లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 15న తెనాలిలో జరిగిన బంధువుల పెండ్లికి భార్య తో కలిసి వెళ్లారు. 16రాత్రి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు తెరిచి ఉన్నాయని, బీరువాలో దాచి ఉంచిన 49 గ్రాముల బంగారం కొంత నగదు అపహారణకు గురైనట్లు గుర్తించి బుధవారం ఒన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేశాడు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు

## వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్ దగ్ధం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వ్యవసాయ బావి వద్ద ఉంచిన ట్రాక్టర్ దగ్ధమైన ఘటన చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఆగ్రామానికి చెందిన శవగోని భరతయ్య మంగళవారం తన వ్యవసాయ బావివద్ద పనులు ముగిసిన అనంతరం తన ట్రాక్టర్ ను అక్కడే ఉంచి ఇంటికి వచ్చారు. బుధవారం ఉదయం వ్యవసాయ పనులు చూసుకునేందుకు గానూ పొలం వద్దకు రాగా ట్రాక్టర్ నుంచి మంటలు రావడాన్ని గమనించి అతని కుమారుడికి సమాచారం అందించారు. దీంతో ఆయన కుమారుడు క్రాంతికుమార్ ఫైర్ స్టేషన్ కు, పలువురు గ్రామస్తులకు సమాచారం అందించారు. ట్రాక్టర్ దగ్ధమైన ఘటనలో తనకు అనుమానాలు ఉన్నట్లు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## సర్వేను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్సింగ్


*స్టేషన్ఘన్పూర్, డిసెంబరు18 ప్రభాతవార్త :*



సమగ్ర సర్వేను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్సింగ్ అన్నారు. బుధవారం జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేయర్ లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్న తీరును పర్యవేక్షించి, తగు సూచనలు చేశారు.రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వేను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు కృషి చేయాలని, దరఖాస్తుదారుల సమగ్ర వివరాలను ఎలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఇవ్వకుండా ఖచ్చితత్వంతో యాప్లో నమోదు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరుద్రోత్సవం

*పాలకుర్తి, డిసెంబరు18 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని చారిత్రక శ్రీ సోమేశ్వరాలయంలో మంగళవారం రాత్రి ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు 108లీటర్ల ఆవుపాలతో స్వామివారికి అభిషేకం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు డివిఆర్.శర్మ, అనిల్శర్మ అదనపు కలెక్టర్ రోహిత్సింగ్కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కాగా, ఆరుద్రోత్సవం సందర్భంగా భజన మండలి కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్ననిరసన

*జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాలకుర్తి మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్గౌడ్ (నర్మెట- అమ్మాపూర్), కోశాధికారి గోలి రవీందర్రెడ్డి(దేవరుప్పుల), సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పీటీఐ జిల్లా అధ్యక్షుడు దిలీప్కుమార్ ల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్లు ఊడ్చి, టెంట్ ముందు టీస్టాల్పెట్టి టీ అమ్ముతు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్చేశారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను సీఎం రేవంత్రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని లేకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని వారు డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర శిక్ష అభియాన్లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు 300మంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఇంటింటా సర్వే

*పాలకుర్తి, డిసెంబరు18 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డి.యస్. వెంకన్న బుధవారం పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, లోటుపాట్లకు ఆస్కారం లేకుండా చేయాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి, వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వేలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేష్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా యువత చూపు బిజెపివైపు

...గంగిడి మనోహర్‌రెడ్డి

**మునుగోడు,డిసెంబర్18,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా యువత చూపు బిజెపివైపు చూస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని సత్యఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ సమావేశం మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు,వ్యాపారవేత్త గోలి లింగస్వామితో పాటు 100 మంది బిజెపి పార్టీలో చేరారు.కార్యక్రమ ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సరం లోనే ప్రజా వ్యతిరేకత మూటగట్టు కుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు రెండు కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలకు ఈ రెండు పార్టీలు చేసిన మోసాలు తెలిసిపోయాయని ,ప్రత్యామ్నాయంగా బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,అసెంబ్లీ



కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్, చండూరు మున్సిపల్ అధ్యక్షులు సత్యం,మాజి సర్పంచ్ పగిళ్ల భిక్షం ,ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య,దళితమోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు కారింగు అనిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఖమ్మంపాటి భూపాల్,ప్రధాన కార్యదర్శులు కొండ మల్లేష్,ఒడిగ స్వామి, నెల్లికంటి రమేష్,పెరుమాళ్ల రాము,బూత్ అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ర్యాలీలు,నిరసనలు

మర్రిగూడ,డిసెంబర్18,ప్రభాతవార్త:




తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు.ఈ నెల 17న జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులను ఎక్కడికక్కడ నిర్బంధించడం జరిగింది.అందుకు నిరసనగా బుధవారం మర్రిగూడ చౌరస్తా నుండి స్థానిక బస్టాండ్ వరకు గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన ర్యాలీ ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని అన్నారు.ప్రజా పాలన అనే ప్రభుత్వ అరెస్టు చేయడం సరైనదికాదని,వారి న్యాయమైన సమస్యలుపరిష్కరించి వేతనాలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత,ప్రమాదబీమా,పెండింగ్ వేతనాలు ,మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులు చేస్తున్న పోరాటాలను ఆపాలని చూడటం సరైందికాదన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులను గుర్తించి ఇందిరమ్మ స్వరాజ్యాన్ని చూపించి వారి వేతనాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తు పోరాటాలు చేయడానికి కార్మికులు సిద్ధమవుతారని తెలిపారు.ఈ నెల27,28 తేదీల్లో మండల కేంద్రాల్లో టూ కె సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధమవుతుందని, అలోగా వారిని గుర్తించి వారి వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈఎస్ఎఫ్ఐ సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు,రెండు జతలదుస్తులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఊరిపక్క లింగయ్య, చింతపల్లి యాదయ్య,పోలేపల్లి రాములు,మైలారం నరసింహ, పెరుమాండ్ల మంజుల,ఎడ్ల రమణ,మాడుగుల అంజయ్య,ఒంపు ముత్తయ్య, సిల్వేరు మహేష్,ఊరిపక్క వెంకటయ్య,ఐతపాక పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# చిరస్థాయిగా వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సేవలు

..ఎస్ఐ ఇరుగు రవి

**మునుగోడు,డిసెంబర్18,ప్రభాతవార్త:** వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి అన్నారు.బుధవారం మండలంలోని కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన స్టేజి నిర్మాణంకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విద్య,వైద్యం సౌకర్యాలు మెరుగుపడినప్పుడే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.గ్రామంలోని ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటూ విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పిస్తున్న వెదిరే బ్రదర్స్‌ను అభినందించారు.శంఖుస్థాపనకు విచ్చేసిన ఎస్ఐ రవిని,ఎంఈవో కత్తుల రవీందర్‌ను దేవాలయ కమిటి చైర్మన్ వెదిరే విజేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచులు జాల వెంకన్నయాదవ్, బోయపర్తి లింగయ్య,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దామ్ యాదయ్య, జీడిమడ్ల మల్లయ్య,జాల నరసింహ, వీరమల్ల అశోక్, జీడిమడ్ల నరసింహ, బాజా మనోజ్,సూర శంకరయ్య, బోయపర్తి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు దుప్పట్లు, దుస్తులు అందజేత

..ఎస్ఐ వెంకన్నగౌడ్

**చండూరు,డిసెంబర్18,ప్రభాతవార్త:** ప్రతీ నెల 1వ తేదీన గాంధీజీ ఫౌండేషన్ 22 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తూ వస్తుంది.ఇందులో భాగంగా నవంబర్ 1వ తేదీన పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ నిరుపేదలను, వారి స్థితిగతులను చూసి చలించిపోయారు.ఈ నేపథ్యంలో నిరుపేదలకు ఏదైనా సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు.గత నెల రోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎస్ఐ నిరుపేదలకు అందించడానికి దుప్పట్లు, చీరలను గాంధీజీ ఫౌండేషన్‌కు పంపించారు. బుధవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నిరుపేదలకు ఎస్ఐ అందించిన దుప్పట్లు,చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దయార్ద్ర హృదయంతో ఎస్ఐ వెంకన్నగౌడ్ పేదలకు దుప్పట్లు,చీరలు పంపండ ఆయన సేవా గుణానికి నిదర్శనమన్నారు.వాటిని అందుకున్న నిరుపేదలు ఎస్ఐ కుటుంబం కలకాలం సుఖసంతోషాలతో వర్థిల్లాలని భగవంతున్ని కోరుకున్నారు.






# ప్రమాదాల నివారణకై సూచిక గుర్తులు ఏర్పాటు చేయాలి

...కాసాల



**చండూరు,డిసెంబర్18,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నిర్మూలనకై నల్లగొండ జిల్లాలో రహదారులపై అడ్డంగా ఏర్పాటు చేసిన ప్రతి స్పీడ్ బ్రేకర్ వద్ద సూచిక గుర్తులు ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమ నాయకుడు ,సమాచారహక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు.బుధవారం ఈ మేరకు రహదారులు,భవనాల శాఖ నల్లగొండ జిల్లా డిప్యూటీ ఎస్ఈ రవీందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అనేక చోట్ల రహదారులపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఎత్తైన ఆనకట్టలను తలపిస్తున్నాయని,కనగల్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో ప్రధాన రహదారిపై ఎత్తయిన ప్రమాదకర స్పీడ్ బ్రేకర్‌ని ఉదహరిస్తూ వారు లేఖలో పేర్కొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఎత్తైన స్పీడ్ బ్రేకర్లు తగ్గించేవరకు ప్రతి స్పీడ్ బ్రేకర్ వద్ద సూచిక గుర్తులు ఏర్పాటు చేసేవరకు తాను పోరాడుతానన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

చండూరు,డిసెంబర్18,ప్రభాతవార్త:



శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం గురజాల ధనయ్య టీవర్(కన్నెస్వామి) రూ.1,01,116ల విరాళాన్ని బుధవారం ప్రకటించారు. ఈ సందర్భందా అయ్యప్ప స్వాములు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కట్ట అంజయ్య, బొమ్మర బోయిఇన వెంకటేశం,ముమ్మడి యాదగిరిచారి, వన్నాల లింగయ్య యాదవ్, పులిపాటి ప్రసన్న,నల్ల సత్యనారాయణగౌడ్,రామస్వామి,వెంకన్న, బొమ్మరబోయిన సైదులు,దోటి యాదయ్య,సాగర్,తదితరులు పాల్గొన్నారు

# ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

మర్రిగూడ,డిసెంబర్18,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలో పేద మధ్యతరగతి వర్గాలైన బిసి, ఎస్సీ,ఎస్టీ,ఈబిసి వర్గాల ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న 5 సమస్యలు విద్య, వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు వంటి డిమాండ్స్ ప్రభుత్వం నెరవేర్చాలని ధర్మ సమాజ్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షుడు వినోద్ మహారాజ్ ఆధ్వర్యం లో బుధవారం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ దీక్షకు ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా ధర్మసమాజ్ పార్టీ ఉపాధ్యక్షుడు గిరి మహారాజ్ హాజరై పూలమాల వేసి దీక్ష కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజు మహారాజ్,జగన్ ,గిరి, యాదయ్య, సుదర్శన్, నవీన్, రాంబాబులు పాల్గొనగా, వారికి మద్దతుగా బిసి సంఘాల నాయకులు వసుపుల మైసయ్య,పగిళ్ల రాములు, రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు గ్రీన్ కలర్ డే ( ఆకుపచ్చ రంగు దినోత్సవం) వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు గ్రీన్ కలర్ దుస్తులు ధరించారు. ఆకుపచ్చ రంగుకు సంబంధించిన వస్తువులు, కూరగాయలు, ఆకుకూరలు, ఫ్లండు, మొక్కలతో పాటు ప్రత్యేకంగా తయారు చేసిన అకృతులను ప్రదర్శనలో పెట్టారు. ఆపాఠశాల ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ విద్యార్థులకు ఆకుపచ్చ రంగు విశిష్టతను తెలిపారు. విద్యార్థులకు ఆకుపచ్చ రంగుపై అవగాహన కల్పించేందుకు, వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆపాఠశాల ఉపాధ్యాయురాలు రుద్రారపు లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన



ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విద్యార్థులు ఆనంది, విన్ని, క్రితిక్ష, వర్షిత, శివసాయి, మల్లికార్జున్, శ్రీనాధ్, జ్యోతి, ఇందు, రిషాకుమారి, సుప్రీత్, రిషిక, శ్రీకృష్ణప్రియ, పవిత్ర, ప్రణవి, కావ్య, సారిక, హన్సిక, మెహ్రీన్, వేదశ్రీ, రిచిత, సహస్ర, లక్ష్మీప్రసన్న, అనుశ్రీ, ఆరాధ్య, యశ్వంత్, పృథ్వీరాజ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*




నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు అన్ని రంగాల్లో కూడా మెలకువలను నేర్చుకుని నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఛాలెంజర్స్ నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రేరణాత్మక విషయాలను తెలిపారు. అనంతరం వారికి క్రీడాసామాగ్రిని అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ.కృష్ణమాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధికారులు రేపాల మదన మోహన్, వి.శ్రీకిషన్, ఎస్.వెంకట్‌రెడ్డిలు విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన, ఉపయోగపడే అనేక విషయాలను అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్న వనరులను వినియోగించుకుని చక్కని ప్రతిభ కనబరచానలి, పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిన ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబర్చిన వనిపాకల విద్యార్థులు


### విద్యార్థులకు అభినందనలు తెలిపిన హెచ్ఎం, ఉపాధ్యాయులు



**చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ గణిత ఫోరమ్ (టీఎంఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండ ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులో చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బక్కతట్ల మల్లేష్ తెలుగు మీడియం విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి సాధించాడు. అదేవిధంగా ఇటీవల మండల స్థాయిలోనూ బక్కతట్ల మల్లేష్ ప్రథమ బహుమతి సాధించగా అదే పాఠశాలకు చెందిన మేడి హరిని ద్వితీయ బహుమతి, బర్రె ధనలక్ష్మి తృతీయ బహుమతి సాధించారు. ఈనేపథ్యంలో బుధవారం ఆపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ చాటి బహుమతులు పొందిన విద్యార్థులను హెచ్ఎం బాణాల శ్రీనయ్యాచారి, ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి, కవిత, జ్యోతి, చొల్లేటి నరసింహ చారి, నజీర్ ఉన్నిస, విజయ, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన నాగం వర్షిత్‌రెడ్డి

*కేతేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*




కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులు 273 చెవుగోని రాజు, 274 రాచకొండ శ్రవణ్, 275 పొడిశెట్టి రవిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ అద్యక్షులు డా. నాగం వర్షిత్‌రెడ్డి వచ్చి నూతన బూత్ అధ్యక్షులకి నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి నకిరేకల్ మొగులయ్య జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండల వెంకన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్నెని జానీ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయన్న, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అయితగోని అనిత, రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## పెద్దులుకు నివాళులు అర్పించిన దూదిమెట్ల

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన మెరుగు పెద్దులు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట తిరుగుడు యాదయ్య, నడింపల్లి లింగయ్య, ఊదరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సత్తమ్మ మృతదేహానికి ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం ఘన నివాళి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన దేవాలయ మాజీ డైరెక్టర్ అరూరి తిరుమలయ్య మాతృమూర్తి అరూరి సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసీ) మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పెద్దకాపర్తి మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డితో పాటు పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు తిరుమలయ్య, కుటుంబ సభ్యులను పరా మర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో చిన్నమల్లయ్య, బాలగోని రాజు, రాసమల్ల జానయ్య, నాగంపల్లి కిషోర్, నూతి వెంకన్న, తెల్సూరి సైదులు, గంట్ల పుల్లారెడ్డి, నీలకంఠం లింగస్వామి, అరూరి శ్రీను తదితరులు ఉన్నారు.

## సత్తయ్యను పరామర్శించిన బత్తుల

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని చిన్ననారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు సత్తయ్య బాబాయి మెరుగు పెద్దులు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మెరుగు సత్తయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలికి నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి తిరుపతమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారికి ఆర్ధిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బొడిగె నరసింహ, చిరుమర్తి ధర్మయ్య, చిరుమర్తి అశోక్, చిరుమర్తి నరసింహ, వెల్లెంల నర్సిరెడ్డి (చిన్న) ,మేడి వెంకన్న, మేడి గోపాల్, చిరుమర్తి యాదయ్య, చిరుమర్తి ఉపేందర్, కుక్కల వెంకన్న, దర్శ పరశురాం, బుర్రి మల్లయ్య, చిరుమర్తి ముత్యాలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## యువనాయకునికి జన్మదిన శుబాకాంక్షలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోమనబోయిన మహేష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కొండమల్లేపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని హడావిడిగా కాకుండా జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలను ఆదేశించారు బుధవారం ఆమె మండల కేంద్రంలోని గుర్రపు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దర్గా తాండలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను తనిఖీ చేశారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు ఫోటోతో సహా ఇల్లు మొత్తం కవర్ అయ్యే విధంగా ఫోటోలు తీయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఉండి వలస వెళ్లిన వారికి ఫోన్ లేదా ఇతర మార్గాల ద్వారా సర్వే సమాచారం తెలియజేసి తక్షణమే గ్రామానికి వచ్చి వివరాలను ఇచ్చే విధంగా సమాచారం అందించాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోనట్లయితే ప్రస్తుతం ఎంపిడిఓ కార్యాలయాలాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సర్వే సందర్భంగా పూర్తి వివరాలను అప్లోడ్ చేయాలని, ఎవరైనా దరఖాస్తు దారు అందుబాటులో



లేనట్లయితే పాక్షికంగా అప్లోడ్ చేసి, అనంతరం ఎట్టి పరిస్థితులలో ఆ వివరాలు అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఆర్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ బాలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడసారి ప్రతిమకు కన్నీటి వీడ్కోలు

### అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు
### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం



**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి సాగర్ సోదరుడైన ప్రభుత్వ ఉపాధ్యాయులు రెడ్డిపల్లి సైదులు సతీమణి రెడ్డిపల్లి ప్రతిమ అంత్యక్రియలు బుధవారం ముగిశాయి. కడసారి చూసేందుకు పలువురు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రతిమ భర్త రెడ్డిపల్లి సైదులు, ప్రతిమ సోదరుడు, చిన్నారులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి...

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రతిమ మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, చౌగోని జనార్దన్ గౌడ్, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్, కళ్లెం నాగేశ్వరరావు, రాచకొండ యాదయ్య గౌడ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా అంత్యక్రియల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముశం రవికుమార్, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, పున్న ఆగయ్య, బూర్గు శ్రీను, మర్రి రాజరత్నం, గంజి శంకర్ ప్రసాద్, కొల్లు వీరేశం, గున్నాల నాగరాజు, బత్తిని రాజు, కానుగు శ్రీను, ఈసం లింగయ్య, కొంపెల్లి సైదులు, చిత్తలూరి లక్ష్మీకాంత్ లతోపాటు వివిధ పార్టీల నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.

# అపురూప శిల్పాలని ఇంత అందంగా పరిరక్షిస్తున్నాం

### పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి



**నాగార్జునసాగర్ డిసెంబర్ 18 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో బస్టాండ్ కి వెళ్లే దారిలో గల శ్రీదేవి భూదేవి సమేత ఏలేశ్వర మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో కాకతీయుల కాలపు శిల్పకళాఖండాలు నిర్లక్ష్యంగా పడి ఉన్నాయని, వాటిని భద్రపరిచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి



అన్నారు. ఏలేశ్వర స్వామి ఆలయం వెనక 700 సంవత్సరాల నాటి భిన్నమైన నంది, ఆలయ ద్వారశాఖలు, విడిభాగాలు, ఇంకా రెండు సహస్ర లింగాలున్నాయని, వాటిని ప్రాంగణంలోనే పీఠాలపై నిలబెట్టి, చారిత్రక వివరాలతో పేరు పలకలను(లేబుల్) ఏర్పాటు చేస్తే, భక్తులు, పర్యాటకులు వాటి వివరాలు తెలుసుకునే వీలు చిక్కుతుందన్నారు. 195460 మధ్య కాలంలో నాగార్జునసాగర్ జలాశయ నీటి ముంపు ప్రాంతమైన ఏలేశ్వరం నుంచి వీటిని తరలించి ఇక్కడికి చేర్చారని, గత 65 ఏళ్లుగా ఇవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నాయని, చారిత్రక ప్రాధాన్యత గల ఈ 13వ శతాబ్ది కళాఖండాలను భద్రపరిచి, భావితరాలకు అందించాలని ఆలయ అధికారులకు, నందికొండ హిల్ కాలనీ వాసులకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మండల పశు వైద్యాధికారికి ఘన సన్మానం

***కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త***

మండల పశు వైద్యాధికారిగా గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న డాక్టర్ బీక్యానాయక్ ప్రస్తుతం పారెన్ సర్వీస్ పై హైదరాబాద్ లో జిహెచ్ఎంసి పరిధిలో వెటర్నరీ డాక్టర్ సేవలు అందించేందుకు బదిలీలు వెళ్లడంతో పలువురు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. కాగా బీక్యానాయక్ గతంలో రైతులకు పశువైద్య సేవలు అందించడంతోపాటు కామన్ గుండ్ల, ఎరసానిగూడెం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించారు. సన్మానించిన వారిలో డాక్టర్ శ్రావాణీ, వి.ఏ. స్వాతి, జీవన్, చెరువు అన్నారం మదర్ డైరీ సొసైటీ చైర్మన్ నంద్యాల అనంతరెడ్డి, గోపాలమిత్ర చేరుకు శ్రీనివాస్, సంజయ్, రేణుక, రైతులు సైదులు ఉన్నారు.



## నల్లగొండ వార్త



# విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

***కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త***



ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం పొందిన పూర్వ విద్యార్థి (ప్రాథమిక పాఠశాల ఇస్మాయిల్ పల్లి, జడ్పీ హైస్కూల్ పామనగుండ్లలో విద్య నభ్యసించిన కలిమెర వంశీ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఓదార్చి ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన రూ. 20 వేల 500లను బుధవారం విద్యార్థి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పామనగుండ్ల హెచ్ఎం యం. శ్రీలత, ఉపాధ్యాయులు రాఘవా చారి, బెల్లి ఆంజనేయులు, విజయ రాణి, జె.సుధీర్, సట్టు గోపి, వి.అరుణ, జె. సుమలత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్‌లు రద్దు చేయాలి

### ..టిఎస్ యుటిఎఫ్

**చింతపల్లి,డిసెంబర్18,ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలో అక్రమ డిప్యూటేషన్‌లపై పని చేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌లను రద్దుచేయాలని టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండలశాఖ తరుపున మండల ఎంఈవో నీరడు అంజయ్యకి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్య దర్శులు సిలివేరు నారాయణ, ముసుగు ఆనంద్‌బాబులు మాట్లా డుతూ జిల్లాలో ఎక్కడ కూడా డిప్టేషన్స్ లేని సందర్భంలో కొంతమంది ఉపాధ్యాయులు తమ సొంత ప్రయోజనాలకోసం విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వివిద పాఠశాలలకు డిప్యూటేషన్‌పై వెళ్లారు కావున అట్టి అక్రమ డిప్యూటేషన్‌పై పోలేపల్లి రాంనగర్‌లో పని చేస్తున్న ఉపాధ్యా యులు ,ఎంపిపిఎస్ చింతపల్లిలో పని చేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేసి వారి సొంత పాఠశాలలకు వెంటనే పంపించాలని కోరారు.



# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### ...దస్రునాయక్

***చింతపల్లి,డిసెంబర్18,ప్రభాతవార్త:***



ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని డిఐఓ దస్రునాయక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని తాలుక జయేందర్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలకై అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలన్నారు. ప్రైవేట్ కళాశాలలకంటే ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన ఫలితాలకొరకు దిశానిర్ధేశంతో బోధించాలన్నారు. విద్యార్థులకు మరో 90 రోజులే పరీక్షలకు సమయం మిగిలి ఉన్నందన పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు. కళాశాలలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. నల్లగొండజిల్లా ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ ధన్‌రాజ్,అధ్యాపకులు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి 18వ మహ పడిపూజ మహోత్సవం

*బీబీనగర్ డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన రంగ సుదర్శన్ గౌడ్ గురు స్వామి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహ పడిపూజ మహోత్సవం బుధవారం ఎ. కే. లాన్స్ అండ్ కన్వెన్షన్ లో బర్ల అంజనేయులు, మెట్టుగూడ అయ్యప్ప టెంపుల్ అర్చకులు కృష్ణ ప్రసాద్ నంబ్రూది, విద్య సాగర్, రాజామల్లేష్, శ్రీరామ్ గురు స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పడి పూజ మహోత్సవం నిర్వహించారు. అంతకు ముందు కొండమడుగు గ్రామంలో కేరళ వాయిద్యల నడుమ స్వామి వారి శరణు ఘోషతో గుర్రాలపై స్వామి వారితో పాటు రంగా సుదర్శన్ గౌడ్ ను ఊరేగిస్తూ పడిపూజ మహోత్సవానికి తీసుకొచ్చారు. గురు స్వాములు గణపతి పూజ తో మొదలు పెట్టి కుమారస్వామి, అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పదున్నెట్టంబడికి పూజలు చేశారు. స్వామి వారిని పంచామృత లతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి పడిని రంగ సుదర్శన్ గౌడ్ తనయుడు రవి కిషోర్ చేత వెలిగించారు. ఈలపంటి శ్రీనివాస్ రాజు గురు స్వామి చేత భజన మండలి ఏర్పాటు చేశారు. అయ్యప్ప మాలదారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిస్తి, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, బొక్క జైపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, సుర్వ వేణు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, రంగ రవి కిషోర్ గౌడ్, పంజాల ఆంజనేయులు గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కృష్ణమూర్తి గౌడ్ చెరుకు బాలరాజు, మీసాల నర్సింహ్మా, గాండ్ల బాలరాజు గురుస్వాములు అంజయ్య, ఇస్తారి, జంగయ్య, సుగ్రీవ చారి, బాలరాజు, దండెం ప్రభాకర్, రావుల నవీన్ కుమార్ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా: యమ్ డి అవేశ్

*బొమ్మలరామారం , డిసెంబర్ 18 ప్రభాతవా ర్త*

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ యం.డి. అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా నూతన చైర్మెన్ ను మండల పార్టీ ఆధ్వర్యంలో.కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని గ్రంథాలయం లో త్వరలో విద్యార్థులు,యువకులు చదువుకోవడానికి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతాం అన్నారు గతం లో గ్రంధాలయ ద్వారా పుస్తకాలు చదివి విద్యారు ్థలు.యువకులు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు అని గుర్తు చేసారు అలానే ఇప్పటి నుండి విద్యార్థులకు యువకులకు కావలిసిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతాం అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్ద మడుగు రాజేష్ పైలెట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సింగర్తి మల్లేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లెబోయిన రఘు యాదవ్ మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ శ్రీహరి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిడి జంగా రెడ్డి మర్రి ఆగం రెడ్డి బుడుమ వెంకటేష్ మాజీ ఎంపీటీసీ మందల రామస్వామి మైలారం ఈశ్వర్ గ్రంధాలయ కార్యదర్శి సుధీర్ గ్రంధాలయ అధికారి రుకోధర్ తదితరులు పాల్గొన్నారు



# సీఎం కప్ పోటీలకు క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

### జిల్లా క్రీడా శాఖ అధికారి : ధనుంజయులు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న సీ.ఎం కప్ జిల్లాస్థాయి పోటీలు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో . యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడాపోటీలలో యోగ, చెస్, ఫుట్ బాల్, సైక్లింగ్, బాస్కెట్ బాల్, నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె ధనంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ, మండల ప్రాంతాల్లో ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో 16 నుండి 21 వరకు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొం టారని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం పోటీలను నిర్వహిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ సెక్రటర్ నాతి కృష్ణ మూర్తి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్, పాండురంగం, రఘువీర్, కేశనాగులు వివిధ క్రీడల పి డి లు, పి ఈ టీ లు క్రీడాకారులు, విద్యార్థిని,విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# హ్యాండ్లూమ్ టెక్స్టైల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

హ్యాండ్లూమ్ టెక్స్టైల్ జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు దిడ్డి సత్యం ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఆడేపు లక్ష్మీ నారాయణ, పులగం భిక్షపతి, దొంత లక్ష్మణ్, గుండేటి రాములు, బాల్నర్సయ, వంగారి లక్ష్మీనారాయణ, రేగొండ రాజ్కుమార్, బచ్చు నరేందర్, ఆడేపూ రాజు, పాండు, మార్కండేయ, రమేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ నిరసనకు హాజరైన బుర్రి బాలచందర్ గౌడ్

*బీబీనగర్ డిసెంబర్ 18, ప్రభాత వార్త:*

హైదరాబాదులో ఏఐసిసి పిలుపుమేరకు అదానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదల్ సీనియర్ నాయకులు బుర్రి బాలచందర్ గౌడ్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ అప్రజా స్వామికంగా వ్యవహరిస్తూ అదానిని కాపాడుతున్నారని విమర్శించారు. ప్రజలంతా జరుగుతున్న విషయాలను అర్థం చేసుకుంటున్నారని తగిన సమయంలో బిజెపికి బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఆయనతోపాటు పలువురు సినియర్ నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### -మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రబాతవార్త*

నిత్యం జన సామర్థ్యంతో రద్దీగా ఉండే డాక్టర్స్ కాలనీలో రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు. జిల్లా పోలీస్ అధికారి శరత్‌చంద్రపవార్ అదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు సూచనలతో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణపై అసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వివిధ అవసరాల కొరకు డాక్టర్స్ కాలనీకి వచ్చే వాహనదారులు, అయా అసుపత్రుల యాజమానులు సిబ్బంది వాహనాలు అధికంగా ఉన్నందున వాటిని తమ తమ సెల్లార్‌లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని, అసుపత్రుల ముందు, రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయడం వల్ల, అసుపత్రుల ప్లెకీలను ఏర్పాటు చేయడం, అ కాలనీ గుండా రాకపోకలు సాగించే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రతి అసుపత్రి నిర్వాహకులు పార్కింగ్ కోసం సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా అసుపత్రి సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.వారి వెంట టూటౌన్ సిఐ నాగార్జున, సిబ్బంది చంద్రశేఖర్, క్రాంతికుమార్, అక్రమ్,నాగరాజు, సుమన్‌నాయక్‌లున్నారు.



# 25వ వార్డులో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

### -వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం 25వ వార్డులోని ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల పరిశీలన ముమ్మరంగాజరుగుతున్నట్లు అ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ వార్డు పరిధిలోని సంతోష్‌నగర్‌కాలనీవాసులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశోధనకు వచ్చే అధికారులకు పూర్తిగా సహకరించి సమగ్ర సమాచారం అందించాల న్నారు.పరిశీలన అనంతరం దరఖాస్తులను వెంటనే ఆన్లైన్‌లో చేసుకున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, అందులో ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీల అమలుతో పాటు గృహలక్ష్మి, మహాలక్ష్మి, చేయూత,



రైతు భరోసా తదితర పథకాల అమలులో చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అఫీసర్, సతీష్, స్థానికులు మామిడాల సుదర్శన్,గంజి లక్ష్మి, జయమ్మ, దుర్గ, నాగలక్ష్మి, వెంకట్‌రెడ్డి, శివ, సంతోష్, శ్రీనివాస్, రమ్య తదితరులున్నారు.

# సిఎం కప్ బ్యాడ్మింటన్ సెలక్షన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

పాఠశాల స్థాయిలోనే క్రీడలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈనెల 12 నుండి జిల్లాస్థాయిలో నిర్వహించిన సిఎం కప్ బ్యాడ్మింటన్ సెలక్షన్‌లో నల్లగొండ జిల్లా నుండి బాలబాలికలు వివిధ విభాగాల్లోరాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు డివైఎస్‌ఓ కుంభం నర్సిరెడ్డి తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ అండర్-15 బాలుర విభాగంలోటి.అక్షిత్‌రెడ్డి, వి.మణిశంకర్, ఎండి అలీ, సిహెచ్ సాయిశ్రీనివాస్, బాలికల విభాగంలో టీ.లిల్లీగ్రేస్, డి.తేజస్విని, సిహెచ్ యశస్వినిలు ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా అండర్-19బాలుర విభాగంలో టి.అన్విత్‌నిహాల్‌రెడ్డి, జి.షణ్ముఖ, బర్రేష్,





ఎస్.అర్జున్, కె.ప్రజ్ఞత్‌రామ్,బాలికల విభాగంలో వి.లాస్యశ్రీ, డి.హరితలు ఎంపికైనట్లు అయన తెలిపారు. యారాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కోచ్‌లు ఎం.రామకృష్ణ, ప్రకాష్‌నారాయణతదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా బుధవారం అమృతం లక్ష్మీ వెంకటేశం, అమృతం మమత-మహేష్‌ల దంపతులు, పబ్బు సాత్విక-రాజుల కుమార్తె మధుమతి, వసుమతి కుమారుడు స్వరూప్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సప్పోజు మల్లేశం, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, పొల్దాదాస్ రాజు, ఉప్పాగుల శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, అందోజు సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

# శాఖ గ్రంధాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణంలోని శాఖ గ్రంధాలయాన్ని బుదవారం జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు ఎండీ. అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధ పాలకుడితో గ్రంధాలయంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీసారు. సరిపడా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా లేదా తెలుసుకున్నారు. అదేవిధంగా సెస్ బకాయిలను చెల్లించాలని మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ కార్యదర్శి ఎం.సుదీర్, గ్రంధాలయ అధికారి రుకోధర్, పాఠకులు పాల్గొన్నారు.



# రాజకీయాంగా ఎదుర్కోలేకనే కేటిఆర్‌ఎస్‌పై అక్రమ కేసులు

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్‌పై ఫార్ములా ఈ కార్ రేస్‌లో బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌పై రాజకీయ కుట్ర కోణంలో భాగంగానే కేసు నమోదు, అరెస్టులంటూ విష ప్రచారం చేయడం కాంగ్రెస్‌కు తగదని బిఆర్‌ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, తప్పులను కప్పి పుచ్చుకోవడానికి శాఖతో సంబంధం లేకపోయినా కేసిఆర్‌పై కుట్ర పూరితంగా గవర్నర్ అనుమతితో కేసు నమోదు చేయించే కుట్ర జరుగుతుందన్నారు. నేడు విద్యుత్ సరఫరా పై తప్పుడు ప్రచారం చేయడంతో పాటు గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని, ప్రజల నుంచి వస్తున్న ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకే కేటిఆర్‌పై అక్రమ కేసులు నమోదుకు కుట్ర పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలివైన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డిని బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా యూత్ కాంగ్రెస్ ఎన్ని కల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజ యం సాధించిన మౌనిక రమేష్‌గౌడ్‌ను అభినందిస్తూ యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం పాట పడాలని, నిత్యం మీకు అండగా ఉంటామన్నారు

## మిర్యాలగూడ వార్త

# నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయడం సరైంది కాదు

### -దారి వదలాలని విజ్ఞప్తి: రాయపూడి భవాని

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ప్రభుత్వ భూమిని కలువుకున్నారంటూ తమ ప్లాట్‌కి హద్దులు కూల్చిదంతో పాటు, ప్లాట్‌కు వెళ్లకుండా దారి మూసివేయడం పట్ల బాదితురాలు రాయపూడి భవాని బుధవారం అవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగాఅమె విలేకర్లతో మాట్లాడుతూ 12ఏళ్ల కింద కొనుగోలు చేసిన ప్లాట్‌లో ప్రభుత్వ భూమి ఉందంటూ, ఇన్నేళ్ల తర్వాత కూల్చడం రాజకీయ కుట్రలోభాగమన్నారు. కనీసం భూమి లోకి దారి లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడాన్ని తప్పు బట్టారు. ప్రభుత్వ భూమి ఉన్న విషయం తనకుతెలియని రాయపూడి భవాని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు సమాచారమిస్తే ప్రభుత్వ భూమిని వదిలేవారమన్నారు. తన తమ్ముడ్నిరాజకీయంగా ఎదుర్కొలేక రాజకీయ కుట్రలో భాగంగా తమను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. అధికారులు స్పందించితమ భూమిలోకి వెళ్లేందుకు ఫెన్సింగ్ తొలగించి దారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాయపూడి ఉమశేఖర్, వెంకటేష్‌లున్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం

*తిపురారం. ప్రభాతవార్త:*



తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమిద్దా మని కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కొరకు పి.ఎం.టి.ఏ గత ఐదు రోజులుగా నిరసనలు తెలియ చేస్తున్న సంఘ నాయకులు బుధవారం తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఎంఈఓ రమావత్ రవి నాయక్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖలో 010 పద్దు కింద వేతనాలు చెల్లింపుకు సంబంధించిన ఫైల్ పెండింగ్ లో ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే జీవో విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేకుంటే నిరసనలు కొనసాగుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకుల ఘనటకు బాధ్యుడైన ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ నిర్లక్ష్యం మూలంగా పాఠశాలకు చెందిన 8వ తరగతది విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారని, ఇందుకు బాధ్యులైన ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బిఆర్‌ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. వంట మనులు లేకపోవడంతో 8వ తరగతికి చెందిన విద్యార్థితో టీ పెట్టించారని, గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

# నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకం. సిఐ నాగారం

*డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*

నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నిఘానేత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిఘా నేత్రాల ఏర్పాటు తప్పనిసరి అని అన్నారు. గ్రామాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలు దొంగతనాలను అదుపు చేయడానికి నిఘానేత్రం ఎంత ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్క నిఘానేత్రం వంద మంది పోలీసులతో



సమానమని అన్నారు. నిఘా నేత్రాలు ఏర్పాటుకు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఐలయ్య కానిస్టేబుల్స్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి

*నాగారం డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*

ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు.బుధవారం నాగారం మండల కేంద్రంలోజరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసంగి పొలం చేసుకోవడానికి రైతులు ఎదురుచూస్తున్నారని అధికారులు తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ప్రజా పాలన పేరుతో ప్రభుత్వంఅర్హులైన పేదలందరికీసంక్షేమ పథకాలు అమలు చేయడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీం లను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే



బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దేవరకొండ యాదగిరి గుడిపురి వెంకటేశ్వర్లు కందే బిక్షం మహేందర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రాంత అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధినీ మరిచి కేవలం నియోజకవర్గంలో ఉన్న మోత్కూరు. శాలిగౌరారం. అడ్డగూడూరు మండలాల అభివృద్ధికి ప్రాధాన్య వేస్తున్నాడని టీఆంఎస్ నియోజకవర్గ నాయకులు రవికుమార్ అన్నారు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అంటే మోత్కూర్ శాలిగౌరారం అడ్డగూడూరు మండలాలు మాత్రమే అనుకుంటున్నారని గ్రామపంచాయతీ రూరల్ డెవలప్మెంట్ పండు కింద నియోజకవర్గానికి 15 కోట్లు మంజూరు అయితే అడ్డగూడూరు 9 కోట్లు శాలిగౌరారం మండలానికి 6కోట్లు కోట్ల కేటాయించారు అన్నారు ఆయన ఎమ్మెల్యే గెలిచిన మూడు నెలలకే నియోజకవర్గ కేంద్రంలోని తుంగతుర్తి నుండి మాణాపురం వరకు 20 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నామని హడావుడిన శంకుస్థాపన చేసి గాలికి వదిలేసారు అని ఇప్పటివరకు దాని పట్టించుకోవడంలేదని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో గతంలో పలు నిరసన కార్యక్రమాలు తెలియజేసిన ప్రాంతాన్ని పక్కనపెట్టి నిన్న ఎమ్మెల్యే మందుల సామెల్ అసెంబ్లీలో మోత్కూరును రెవిన్యూ డివిజన్ మార్చాలని మాట్లాడడానికి తప్పుపట్టారుమల్లేష్, మధు, సాయి కిరణ్,కొండగడుపుల వెంకటేష్, సురేష్, మధు, బాలకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకల పై జరిమానా రికవరీకి ఆదేశం

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు18, (ప్రభాతవార్త):*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో పంచాయతీ సెక్రటరీలు బాధ్య తయుతంగా ఉంటూ పనులు చేయించాలని అడిషనల్ డీఆర్డీవో శిరీష అన్నారు. బుధవారం మం డలపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన



20232024 లో గ్రామీణ ఉపాధి హామీ పథకం లో బాగంగా చేపట్టిన పనులపై నిర్వహించిన 15 వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉపాధిపనుల్లో పంచాయితీ సెక్రటరీ ల పర్యవేక్షణ లోపంతో ఈజీఎస్ సిబ్బంది బాధ్యత రాహిత్యంతో పని చేస్తున్నారని అన్నారు . ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ సిబ్బందితో తనిఖీలు చేపట్టగా పనుల కొలతల్లో తేడాలు, హాజరు నమోదులో అవకతవకలు , ఉపాధి కూలీల సొమ్ము చెల్లింపులలో తేడాలు గుర్తించినట్లు తెలిపారు . రూ.19,237 తేడాను గుర్తించి రికవరీకి ఆదేశించినట్లు అడిషనల్ డీఆర్డీవో తెలిపారు. వీటిని ఆయా ఫీల్డ్ అసిసెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, సెక్రటరీ ల నుంచి రికవరీ చేస్తామన్నారు. ఉపాది పనుల రికార్డులు సక్రమంగా నిర్వహించని పంచాయితీ సెక్రటరీలకు రూ 28,000 జరిమానా విధించినట్లు చెప్పారు . కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ లావణ్య , అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్ , ఆడిట్ విజిలెన్స్ ఆఫీసర్ లింగారెడ్డి , ఏ పి ఏం ఆశా రాణి, ఏపివో శైలజ, టి ఏ అరుణ, సెక్రటరీలు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల కోసం వ్యాపారస్తులతో సమావేశం

*తిరుమలగిరి డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం వ్యాపారస్తులతో తిరుమలగిరి ఎస్సై సురేష్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి వ్యాపారస్తులు అందరూ హాజరై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం ఆసక్తి చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల చౌరస్తాలో సెక్యూరిటీ ఉంటుందని దీనికి సహకరించాలని అందరికి ఆయన సూచించారు.

# ప్రతి నర్సరీలో తాటి ఈత మొక్కలు పెంచాలి

*తుంగతుర్తి డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



ప్రతి నర్సరీలో తప్పనిసరిగా ఇతర మొక్కలతో పాటు తాటి ఈత మొక్కలు పెంచాలని డి ఆర్ డి ఏ పిడి అప్పారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఆరు మండలాల ఎంపీడీవోలతోపాటు ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో గుర్తించబడిన నర్సరీలను గుర్తించి మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఆయా గ్రామాల్లో పనులను గుర్తించి పనులు కల్పించాలని అన్నారు. వర్షాకాలం ముగిసిన వేల నర్సరీలలో వాటిని మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులను గుర్తించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు. ఏపీవోలు. ఈసీలు టెక్నికల్ అసిస్టెంట్లు తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఇరుముడి మహోత్సవం

*మోతె... డిసెంబర్18 (ప్రభాతవార్త).*

.మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం శివాలయంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు 41 రోజులు దీక్షలు పూర్తి చేసుకొని అయ్యప్ప స్వామి దర్శనార్థం శబరిమల యాత్రకు బయలుదేరుతుండగా వారి ఇరుముడి మహోత్సవం కాసర్ల నర్సిరెడ్డి గురుస్వామి, బోళ్ల కళింగ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

# తిరుమలగిరి కవనెంట్ చర్చ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలు

*తిరుమలగిరి డిసెంబర్ 18 (ప్రభాతవార్త).*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని కావనేంట్ చర్చిలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఐదు గంటలు దేవుని ఆరాధించారు హైదరాబాద్ రాజధాని నుండి ముఖ్య అతిథులుగా జడ్జ్ జాకబ్ మోడీ హైకోర్టు వారు ప్రసంగిస్తూ క్రీస్తు ప్రేమను కలిగి ప్రతి ఒక్కరు ఉండాలని ఒకరికొకరు బహుమతులు ఇస్తూ కులమతాలకు అతీథగ ఒకరి ఇష్టాన్ని మరొకరు గౌరవించినప్పుడు ఎలాంటి గొడవలు కొట్లాటలు ఉండవని దేవదేవుడు పరలోకం నుండి దిగి వచ్చి మనుషులకు తన ప్రేమను తెలియపరిచి నట్లుగా మనం ఉన్న స్థలంలో నుండి మనము తగ్గించుకొని ఇతరుల గౌరవించుకోవాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని బోధించారు ఈ కార్యక్రమంలో తప్పెట్ల నాగరాజు రవీందర్ నాయక్ నాగారం విలియం కేరి బోద లింగయ్య లూకా కిరణ్ పాల్ బద్రుపాల నాయక్ పృద్వీరాజ్ కొచ్చర్ల నరేష్ నవీన్ ఏపూరి రమేష్ ప్రభుదాస్ లింగాచారి దాసు పాస్టర్లు పాస్టర్ అమ్ములు స్వచ్ఛంద నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

*తిరుమలగిరి డిసెంబర్ 18 (ప్రభావతవార్త).*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం చేసి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని టీచర్లను మంచి చదువు చెప్పాలని కోరారు నూతన మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్, దానిని మన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చైర్మన్ అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆమె చెప్పారు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

*తిరుమలగిరి డిసెంబర్ 18 (ప్రభాతవార్త).*

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైనార్టీ హక్కుల దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ వారు తిరుమలగిరి మున్సిపాలిటీ బీసీ కాలనీ కి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషా కు 25 కేజీల రైస్ బ్యాగ్ దాత లైన్ సవాని సోమేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సామని సోమేష్ లైన్ జలగం రామచంద్రన్ గౌడ్ లైన్ మండది పద్మా రెడ్డి లైన్ కందుకూరి లక్ష్మయ్య నాగ చారి బొడ్డు సుందర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు






# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాను

తుర్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు యం.డి. అవేస్ ఉర్ రెహమాన్ చిస్టీ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన ఆయనను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండల కేంద్రంలో త్వరలో నూతన గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందుకోసం రెండు స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు .త్వరలో విద్యార్థులు, యువకులు చదువుకోవడానికి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెండు నెలల్లో ఇట్టి గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్



అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,గ్రంథాలయ కార్యదర్శి ఎం సుధీర్, సీనియర్ నాయకులు ఎగళ్ల రాజయ్య, మాజీ సర్పంచ్ సోమోజు వెంకటేశం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకుల్సుల్లు గడ్డమీది నిఖిల్ గౌడ్, పసుల సత్యనారాయణ, గురు శ్రీశైలం, బొల్లారం జగదీష్, దొంకెన రాజు, బాలకృష్ణ, ఇన్చార్జ్ గ్రంథాలయ అధికారి రుకోధర్, అసిస్టెంట్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపురం గ్రామంలో బ్యాంకు ఏర్పాటు కి కృషి చేస్తా

రాజాపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రాజాపేట మండలం రఘునాథపురం గ్రామం లో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరస్యత పై అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ బి ఐ ఏ జి ఎం లక్ష్మి శ్రవ్య,యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ డి ఎం శివ రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ…ప్రజల కోరిక మేరకు గ్రామం లో బ్యాంకు ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని,ప్రతి ఒక్కరూ ఆర్ధికంగా ఎదగాలంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు. పొదుపు ఆర్ బి ఐ గుర్తింపు పొందిన సంస్థ లలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గాని సంస్థలను గాని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు,ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండలన్నారు. అనంతరం శివరామకృష్ణ



మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలను గురించి వివరిస్తూ, బ్యాంకు లో ఖాతా తెరవటం తో కలిగే ప్రయోజనాలు, రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతా దారునికి లభిస్తాయని,18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, యాదగిరిగుట్ట కెనరా బ్యాంకు మేనేజర్, తుర్కపల్లి ఆర్థిక అక్షరస్యత కేంద్రం నోడల్ ఆఫీసర్ సతీష్,సెంట్రల్ బ్యాంకు మేనేజర్…… ,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్,కౌన్సిల్లర్స్ నాగరాజు,నవీన్, సాయి కుమార్, బ్యాంకు మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే.

రాజాపేట డిసెంబర్ 18 ప్రభాతవార్త.



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఇంటింటి సర్వేలో బుధవారం ఇంది రమ్మ కమిటీ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలి

.ఆలేరు డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఉపాధి హామీ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని అధ్యక్షుడు జంగనరల అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జాతీయ గ్రామీణ ఉపాధి పనిని గ్రామాల్లో పని ఏర్పాటు చేయాలని ఉపాధి కూలీలకు పని చూపెట్టాలని పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని ఉపాధి కూలీల కనీస వేతనం పెంచాలని అనేక రోజుల నుండి నాటి నుండి నేటి వరకు వ్యవసాయ రంగానికి ఉపాధి పనికి అనుసంధానం చేయాలని సమావేశాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దీన్ని ఆమోదించాలని అన్నారు కనీస వేతనం నిత్యావసరాలకు అనుగుణంగా 500 రూపాయలు కూలి ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, కొండబోయిన రవి, బిక్షపతి, జానమ్మ, లక్ష్మి, పరుశురాములు, యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు

# జల యజ్ఞంతో అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలి మోటకొండూర్

ప్రభాతవార్త డిసెంబర్ 18



జల యజ్ఞంలో భాగంగా గోదావరి జలాలను ఆలేరు నియోజక వర్గంలోని మోటకొండూర్ మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందించి చెరువులు నింపాలని మండలంలోని వివిధ గ్రామాలు గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి ,రాయకుంటపల్లి, గంగబాయి, వర్టూర్, దుర్సు గానిపల్లె,చందేపల్లి ,సింగారం చామాపూర్ ,తేర్యాల వరకు చెరువులను గోలుసుకట్టు ద్వారా నింపాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మండల ప్రజలు కోరారు. స్పదించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడుతూ తక్షణమే సర్వే నిర్వహించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జడ్ పి టి సి లు కోంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుల్ల సురెందర్ రెడ్డి,కంకాల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్, రాజశేఖర్, మల్లయ్య,కొల్లూరి యాదగిరి, కోరటికంటి శ్రీదర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు నిర్మించిన పోలీసులు

తుర్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం జేతిరామ్ తండా కెనాల్ వద్ద ప్రమాదాల నివారణకు పోలీసుల ఆధ్వర్యంలో స్పీడు బ్రేకర్స్ ను నిర్మించారు ఈ సందర్భంగా ఎస్సై తక్యుద్దీన్ మాట్లాడుతూ జేతిరామ్ తండా వద్ద కెనాల్ మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అట్టి ప్రమాదాలను నివారించుటకు పోలీసుల ఆధ్వర్యంలో మూలమలుపు వద్ద స్పీడు బ్రేకర్స్ నిర్మించినట్లు తెలిపారు. ప్రమాదంలో జరగకుండా ప్రయాణికులు, వాహనదారులు మూలమలుపు వద్ద నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని

# కుక్కలు,కోతుల బెడదను నివారించాలి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ప్రజలకు,విద్యార్థులకు ఇబ్బందిగా తయారైన కుక్కలను, కోతుల బెడదనివారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పరిధిలోని 12 వార్డుల్లో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో స్థానిక ప్రజలు, స్కూల్ పిల్లలు, యాత్రికులుభయకంపితులవుతున్నారనిఆవినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ … సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,జిల్లా కార్యవర్గసభ్యులు కళ్ళెం కృష్ణ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్,సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, కార్యవర్గ సభ్యులు గోరేటి రాములు,పేరబోయిన బంగారు,రాయగిరి బాలకిషన్,గోపగాని రాజు,మాటూరి మల్లయ్య ,అనంతుల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# బయో సైన్స్ జిల్లా టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కీర్తన

తుర్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



భువనగిరి జిల్లా కేంద్రంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బయోసైన్స్ జిల్లా టాలెంట్ టెస్ట్ తెలుగు మీడియం విభాగంలో తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవుతున్న 10వ తరగతి విద్యార్థిని కే కీర్తన ప్రథమ స్థానం సాధించి స్థాయికి రాష్ట్ర ఎంపికైనారు. ఈ సందర్భంగా సబ్జెక్ట్ టీచర్ జరీనా భాను బేగం, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం విద్యార్థి కీర్తనను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు గీత, శ్రీనివాస్ బిక్కం సాహెబ్, కచ్చి గల మల్లయ్య, వసంత, విజయ్ కుమార్, విద్యార్థిని అభినందించారు

# గంధ మల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

తుర్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు బొత్త రాములు, జింకల ఎల్లేష్ యాదవ్, జూపల్లి తిరుపతి ,కడేరు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రేవంత్ నాయక్

రాజపేట డిసెంబర్ 18 ప్రభాతవార్త



రాజపేట మండలం పుట్టగూడెం గ్రామం చెందిన రేవంత్ నాయక్ యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెటిక్స్ లో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పరిపాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ విభాగాలలో రేవంత్ నాయక్ ప్రథమ బహుమతి గెలుపొందారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# లయన్స్ క్లబ్ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**నేరేడుచర్ల, డిసెంబర్18 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక బెనార్జీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరితలు పారంబించారు. హైదరాబాద్ అపోలో హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు రాపోలు కరుణాకర్ అర్థోపెడిక్ కిరణ్ వర్మవుద్ధరాజులు టూడి ఏకో, ఈసీజీ, రక్త పరీక్షలు, బీఫీ షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించగా సుమారు 300కి పైగా రోగుల కు పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుదర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైద్యాధికారి పున్ననాగిణి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్పర్సన్ బట్టు మధు, రీజియన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారామరెడ్డి మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, సుంకర క్రాంతికుమార్, రాచకొండ



అంజయ్య, రాచకొండరామ్మోహన్ రావు సత్యనారయణ, ప్రధాన కార్యదర్శిగుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, ఉపాధ్యక్షుడు కే సూరిబాబు, కనకయ్య, కోటేశ్వరరావు, కిత కనకయ్య, పూర్ణ చంద్ర రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, విశ్వనాథం చిత్రం, , డాక్టర్ బెనర్జీ, డాక్టర్ పున్న నాగిని, సుధాకర్, సైదా ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి,యారవ సురేష్, వల్లంశెట్ల రమేష్ బాబు, ఆకారం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

రోడ్ల,కాలువ విస్తరణ వల్ల ఇల్లు కోల్పోయిన పేదలకు మొదటి ప్రాధా న్యత తో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఫణిగిరి గట్టు ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు ఎలకా సోమయ్య గౌడ్ అన్నారు. బుధ వారం హుజూర్నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులు కు ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని వారి సమస్య లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. సుమారు 11 సంవత్స రాలుగా పట్టణంలో సొంత గూటి కోసం నిరీక్షిస్తున్న పేదలకు ప్రస్తు త కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబో తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని అన్నారు. పట్టణములో అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న అధికారుల మొబైల్ యాప్ సర్వే పారదర్శకంగా చేపట్టాలని అర్హు లను వదిలేసి అనర్హులకు సర్వే నిర్వహిస్తున్నారని ఆరోపిం చారు.అర్హత కలిగిన ఏ పేద కుటుంబానికి అన్యాయం చేయొద్దని సర్వేలో పారదర్శకత నిజాయితీగా ఉండాలని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను, కాలువ కట్టలు,చెరువు కట్టలపై ఉన్న ఇండ్లను నిర్దాక్షణంగా కూల్చి అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఆ పేదలకు న్యాయం చేయాలని కోరారు. సర్వే



నిర్వహిస్తున్న అధికారులు రేషన్ కార్డు లేదని సర్వే లో పేదలను పట్టించుకోవడం లేదన్నారు.గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వని కారణంగా అనేక మందికి రేషన్ లేకుండా ఉన్నారని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. లేనియెడల ప్రజా పోరాటం చేస్తామన్నా రు.ఈ కార్యక్రమంలో ఇండ్ల సాధన కమిటీ కార్యదర్శి మందడి విశాల, ఉపతల వెంకన్న నందిపాటి సైదులు, నకిరే కంటి నాగరాణి, బర్రింకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా పాశుర పారాయణములు

**మేళ్లచెరువు డిసెంబర్ 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా పాశురపఠనములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పుష్పాభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి. స్థానిక రామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్లో వే ంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల



భానుకిరణ్శర ్మ, నల్లాన్ చక్రవర్తుల వెంక ట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సి ంహాచారు ్య లు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కబడ్డీ మండల అధ్యక్షుడిగా అల్లం ప్రభాకర్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో కబడ్డీ అ సోసియేషన్ రాష్ట్ర అడ్‌హాక్ కమిటి సభ్యులు భూలోకరావు, కర్తయ్య, మహబూబ్‌జానీ, మధుల ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ క్రీడల్లో కబడ్డీ ఆటకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇటీవల ప్రో.కబడ్డీ ఆటతో కబడ్డీ ఆటకు గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ ఆటలో నైపుణ్యం చూపిన వారిని జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో వారిని ఉన్నతమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని అన్నారు. త్వరలోనే హుజూర్‌నగర్‌లో మినీ స్టేడియం నిర్మాణంకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీలో కార్యదర్శిగా పి.రమేష్‌బాబు, జాయింట్ సెక్రటరీలుగా క్రాంతికుమార్, ఎం.ఎ.గఫార్, కోశాధికారిగా గువ్వల వీరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వై.వినోద్, నాగరాజు, సిహెచ్.మహేష్, ఆవుల నాగరాజులు ఎంపిక కాగా గౌరవ అధ్యక్షుడిగా కోతి సంపత్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఏకపక్ష కమిటీని ఒప్పుకోం... హుజూర్‌నగర్ మండల కబడ్డీ అసోసియేషన్ పేరుతో ఏకపక్షంగా కమిటీ ఎన్నికను వ్యతిరేకిస్తున్నట్లు కబడ్డీ జాతీయ క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి, గోవిందు, వెంకటరెడ్డి తదితరులు అన్నారు. హుజూర్‌నగర్ మండలానికి సంబంధం లేని వ్యక్తులను కమిటి నాయకత్వంగా ఎన్నుకోవడం సరైంది కాదన్నారు. నిజమైన సీనియర్ క్రీడాకారులకు కమిటీలో అవకాశం ఇవ్వకుండా రాజకీయాలు చేయడం బాగా లేదన్నారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం, సెక్రటరీ మహేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీని రద్దుచేసి అర్హులను ఎన్నిక చేయాలని వా రు కోరారు. సమావేశంలో నాయకులు సతీష్, అంజిరెడి ్డ, కోటిరెడ్డి తదితరులున్నారు.



## హుజూర్ నగర్ వార్త

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలోని కోదాడ రోడ్ లో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు బుధవారం పాసురం ను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు చక్కగా పటించి అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించా రు.ఈ కార్యక్రమంలో నిత్య గోదాదేవి ఆరాధకులు గుండా సుశీలమ్మ ఆధ్వర్యంలో 50 మంది పైగా మహిళలు వేకువజామునే దేవాలయానికి వచ్చి తిరుప్పావై పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో వై వీ రామారావు, మాధవి, పద్మ విజయ, శారదా, ఉమా,ఎస్వీ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ంలో ప్రత్యేక పూజలు ,అర్చ నలు నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకిం చేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించ ారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీన రసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా నరేష్ గౌడ్

**గరిడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా గుండు నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కుక్కడపు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా కబడ్డీ అసోసియేషన్ అడ్ హక్ కమిటీ చైర్మన్ రామనేని భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య పర్యవేక్షణలో బుధవారం గరిడేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నరేష్ గౌడ్, లక్ష్మయ్య లు మాట్లాడుతూ కమిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో కబడ్డీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా కబడ్డీ పోటీలను నిర్వహించే విధంగా స్థానిక సంస్థలకు గ్రామస్తులకు క్రీడాకారులకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు కృషిచేసిన చైర్మన్ భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాయినిగూడెం గ్రామానికి చెందిన నరేష్ ఎంపిక కావడం పట్ల మాజీ ఎంపీటీసీ సందీప్ హర్షం వ్యక్తం చేశారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కందుల యాదయ్య గురుస్వామి 18వ శబరిమాల యాత్రలో భాగంగా బొబ్బిళ్ల మురళి గురస్వామి ఆధ్వర్యంలో మహాపడిపూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అయ్యప్ప దీక్షా పాటలతో భక్తుల నృత్యాలతో కాలనీ పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి



రాము, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, కందుల వెంకటేశం, నల్లంకి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, కామిశెట్టి శ్రీనివాస్, చిదుగుళ్ల లింగస్వామి, పిల్లి శేఖర్, కుంటల శశికాంత్, ఉప్మాగుల నాగరాజు, బోరెం దయాకర్‌రెడ్డి, దేప అనిల్, పల్సం రాజేష్, పాశం కృష్ణ, శ్రీశైలం, కొలను రాందాస్, దోర్నాల పాండు, కడారి నర్సింహా తదితరులున్నారు.

# మహిళ హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదు

*మిర్యాలగూడ. డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మహిళను హత్య చేసిన కేసులో నిందితుడు వీరమల్ల సైదులు కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై పి.లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం.... మండలం పరిధిలోని దొండవారిగూడెం గ్రామంలో 2018లో వీరమళ్ళ లక్ష్మమ్మ అనే మహిళ హత్య కు గురైంది. ఈ కేసులో అప్పటి సీఐ రమేష్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి డాక్టర్ సైదులు( ఏ1), బద్రి సైదులు, బొర్ర సైదులు, మాలోత్ కోటయ్య, పెద్ద లక్ష్మయ్య, వెంకయ్య లను నిందితులుగా గుర్తించి ఛార్జి షీట్ దాఖలు చేశారు. హత్య కేసులో నేరం రుజువు కావడంతో అదనపు జిల్లా న్యాయమూర్తి జీ. వేణు ప్రధాన నిందితుడు సైదులు కి జీవితఖైదు విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పీపీ వెంకటరమణ రెడ్డి వాదించగా, డీ ఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో రూరల్ సీఐ వీర బాబు కోర్టు కానిస్టేబుల్ కిషన్, లైసన్ ఆఫీసర్ సైదులు ప్రాసిక్యూషన్ కి సహకరించినట్లు ఎస్సై లోకేష్ పేర్కొన్నారు.

## .విద్యుత్ షాక్ తో యువకుడి మృతి.

*త్రిపురారం.ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుర్రి నాగరాజు(24) మండలంలోని అల్వాల్ పాడు గ్రామంలో గల ఒకరైతు తమ కరెంటు మోటార్ నడవటం లేదని, శీలం వెంకటేశ్వర్లు పొలం దగ్గర ఉన్న విద్యుత్ దిమ్మె మీదకు వెళ్లి మృతుడు ఫీజులు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి బుర్రి సాంబమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు.



## హక్కుల సాధనకై పోరాటాలే శరణ్యం టి పి టి ఎఫ్

*అల్లపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో టీపిటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారంమొదటిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం మండల కమిటీ సమావేశంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ బొజ్యా అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు రామాచారి జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ వెట్టిచాకిరిని వ్యతిరేకిద్దాం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటాన్ని సమర్థిద్దాం మని అన్నారు. కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈనెల 10 నుండి చేస్తున్న ఉద్యమానికి మద్దతిద్దామని వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి వెంట నిలుద్దామని అన్నారు. కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయమైన సమస్యలును పరిష్కరించాలని వారి తరఫున మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కార్మికులు అన్ని వర్గాల ప్రజాస్వామ్యవాదులంతా వారికి మద్దతుగా నిలుస్తామని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసేవరకు కనీసం మూలవేతనం చెల్లించాలని బోధన నేతలు సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యా శాఖలో విలీనం చేయాలని అందరి ఉద్యోగుల మాదిరిగా వెల్త్ కార్డు మంజూరు చేయాలని సమగ్ర శిక్ష మరియు కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయునుల సిబ్బందిని రెన్యుల పద్ధతిని తొలగించాలని గురుకుల ఉపాధ్యాయునులతో సమానంగా 27 రోజుల సాధారణ సెలవులు పిల్లల సంరక్షణ సెలవులు కల్పించాలని వారన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## 11మంది పేకాట రాయుళ్ళ అరెస్టు

## పరారీలో ముగ్గురు

*37,250 నగదు, 4స్కూటీలు, 7సెల్ ఫోన్లు స్వాదీనం*

మిర్యాలగూడ, డిసెంబర్ 18,( ప్రభాతవార్త మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి శివారులలో పేకాట స్థావరంపై బుధవారం రూరల్ పోలీసులు మెరుపు దాడి చేసి 11 మంది పేకాటరాయుళ్ల ను అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్సై పి లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి శివారులోని నిర్మానుస్య పొలాల మధ్య పేకాట స్థావరం నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం అందడంతో తన సిబ్బందితో మెరుపు దాడి చేసి నిందితులను పట్టుకోగా, మరో ముగ్గురు పారిపోయినట్లు తెలిపారు. నిందితుల వద్ద 37వేల 250 రూపాయల నగదు , 4 స్కూటీలు,7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రామకృష్ణ మృతి తీరని లోటు

*గరిడేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*




మలిదశ ఉద్యమకారుడు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిడేపల్లి మండలం అప్పన్నపేట మాజీ సర్పంచ్ లింగబోయిన రామకృష్ణ బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్య ంతో ఇబ్బంది పడుతున్నారు. రామకృష్ణ చిన్ననాటి నుండి రాజకీయాల్లో చురుకైనపాత్ర పోషించారని ఆయన మృతి మండల రాజకీయాలకు తీరని లోటని పలువురు రాజకీయ నాయకులు పేర్కొన్నారు. రామకృష్ణ యువకుడుగా ఉన్న సమయం నుంచి కాంగ్రెస్ పార్టీలో చాలా కాలం పాటు పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా మలిదశ ఉద్యమంలో ఆయన కెసిఆర్ వెంట నడుస్తూ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పన్నపేట గ్రామానికి సర్పంచిగా పనిచేశారు. మండల రాజకీయాలే కాక నియోజకవర్గంలో కూడా తన వంతు పాత్రను పోషించారు. రాజకీయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆయన వివిధ రకాల సమాజ సేవలో పాలుపంచుకున్నారు. గతంలో లైన్స్ క్లబ్ కోశాధికారిగా కూడా పనిచేశారు.ఆయన మృతి పట్ల బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం తోపాటు వివిధ పార్టీల నాయకులు లైన్స్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి తో పాటు పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# సెమినార్ హాల్ పునర్నిర్మాణం చేయాలని వీసీకి వినతి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనాశాస్త్రం మానవ వనరుల విభాగానికి చెందిన సెమినార్‌హాల్‌లో గత 20సంవత్సరాలు అనేక జాతీయసెమినార్స్, కౌన్సిలింగ్‌లు జరిగినాయి. ఇప్పుడు ఈ సెమినార్ హాల్ శిథిలావస్థలో ఉందికాబట్టి పునర్నిర్మానం చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ పాలనాశాస్త్రం మానవ వనరుల నిర్వహణ విభాగం పరిశోధక విద్యార్థులు విసికి వినతిపత్రం అందజేశారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

*రాజపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త..*

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ డిఎల్ లను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సిని ప్రకటించాలని తపస్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మలి శ్రీహరి, పలుగుల రాజులు తెలిపారు. బుధవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గౌరవాధ్యక్షులు గా నమిల భరత్ కుమార్( నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు), అధ్యక్షులు దుడుకు జానయ్య( రాజపేట ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులు గా మాలోతు నారాయణ( పాము కుంట ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్), ప్రధాన కార్యదర్శి గా పున్న సత్యానంధ్ ( పాముకుంట ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ), కోశాధికారిగా బండకింది బాలరాజు (పాముకుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు), కార్యదర్శిగా భూక్య ప్రకాష్ (బొందుగుల ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్), మహిళా కార్యదర్శిగా డి. స్వరూప రాణి( సోమవారం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్), కార్యవర్గ సభ్యులుగా కొండపల్లి రణధీర్ (జాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు), మల్లె బోయిన శ్రావణి (పారుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు), వనమాల రామలింగా చారి (రాజాపేట హరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయులు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ రాజపేట మండల నూతన టిపియూఎస్ కమిటీకి అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గుంపెన సహకార సంఘం సొసైటీ చైర్మన్ బోయిన్పల్లి సుధాకర్**

**ఎమ్మెల్యే జారే కృషితోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కాంగ్రెస్**

*చంద్రుగొండ ప్రభాతవార్త*


ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుంపెన సహకార సంఘం సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి సయ్యద్ కుర్షిద్, తహశీల్దార్ బి సంధ్యారాణి, చైర్మన్ బోయిన్పల్లి సుధాకర్ పాల్గొన్నారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకారం సంఘం అధికారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్లో నేడు 11వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సహకార సంఘం పరిధిలో 70 వేల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని. దానికి సంబంధించిన దాదాపు రూ 13 కోట్ల రూపాయలు, అలాగే బోనస్, రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12.62 వరి వంగడం ను సాగు చేయడం జరిగిందన్నారు. మిల్లర్స్ కూడా ఆలస్యం లేకుండా వచ్చిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు కావున రైతులందరూ ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పాల పోసి, తేమ శాతం 17 వచ్చేలా చూసుకొని ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ సందర్భంగా డి సి ఓ మాట్లాడుతూ... వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో కొద్దిగా ఆలస్యం అయినా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయ మార్కెట్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగానే రైతులు తమ ధాన్యాన్ని విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక కృషితోనే వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్, , దారం గోవింద్ రెడ్డి, సయ్యద్ రసూల్, బిశంకర్, మెకానిక్ చారి, వేముల కోటి, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, జి విజయలక్ష్మి, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా విధులు నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు పని చేయాలి
### సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు, సెక్షన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త :*

ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . కలెక్టరేట్ లో భోజనశాల, ముఖ్య ప్రణాళిక అధికారి, రెవెన్యూ విభాగాలు, హౌసింగ్ సెక్షన్, లేడీస్ లాంజ్, స్ట్రాంగ్ రూం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపిగ్గా వింటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల గదిని పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు.హౌసింగ్ సెక్షన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, నిరుపేదలైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. మనం అధికారులుగా ఉన్న సమయంలో పేదలకు సహాయం చేయాలనే దృక్పథంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రాజెక్ట్ పనుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### శాఖలు సమన్వయం తో సమస్యలు పరిషరించాలి
### వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిశంబర్ 18 ప్రభాత వార్త:*

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్ట్ ల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో వివిధ ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేషనల్ హైవే 365 బిజీ ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ కు ప్యాకేజి1,2,3 లకు సంబంధించి 1358.1650 ఎకరాల భూ సేకరణకు గాను 1292.1825 ఎకరాలకు అవార్డ్ పూర్తి చేసినట్లు, నేషనల్ హైవే ద్వారా రూ. 362.17 కోట్లు పరిహారాన్ని డిపాజిట్ చేసినట్లు ఆయన అన్నారు. రూ. 355.85 కోట్ల నష్ట పరిహారం రైతుల ఖాతాలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినది, ఇంకనూ చేయాల్సినది, కోర్టు కేసులో వున్నది తదితర అంశాలపై కలెక్టర్ అధికా రులకు సూచనలు చేశారు.సీతారామ ఎత్తిపోతల పథకం ఏన్కూరు లింక్ కాల్వ మిగులు భూసేకరణ పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనుల భూసేకరణ కు రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పమిచేయాలన్నారు. భూసేకరణ చేసిన ప్రాజెక్టులకు సంబంధించి పనులు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఇరిగేషన్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్లినికల్ అప్రెంటిషిప్ శిక్షణ కొరకు 23లోగా దరఖాస్తు చేసుకోవాలి
## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 18, ప్రభాత వార్త :*

ఇంటర్మీడియట్ ఎం.పి.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలకు ఒక సంవత్సరం క్లినికల్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థినిలు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 23 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# రేపుజాబ్ మేళా.!!
## జిల్లా ఉపాధి అధికారి మాధవి

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 18, ప్రభాత వార్త :*

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అయిన హెటరో నెక్సిటీ, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 20న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లోని హెటరో నెక్సిటీ లో ప్రొడక్షన్ / సపోర్ట్ (20 ఖాళీలు), ఇంజినీరింగ్ / మెయింటనెన్స్ (50 ఖాళీలు), ప్రొడక్షన్ (110 ఖాళీలు) ఉద్యోగాలకు గాను, అలాగే ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఖమ్మంలో రిలేషన్ షిప్ ఆఫీసర్ (30 ఖాళీలు), బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ (5 ఖాళీలు), బ్రాంచ్ రిలేషన్ షిప్ ఆఫీసర్ (5 ఖాళీలు) ఉద్యోగాలు భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక కాబడిన వారికి 10 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల ఇంటర్, ఐ.టి.ఐ. ఫిట్టర్, ఎలక్ట్రికల్, మెకానికల్, కెమికల్ డిప్లొమా, ఎం.బి. ఏ., ఏదేని డిగ్రీ అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8121040350, 9966077622 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# వెల్ బేబీ షో
## -ఫ్యాన్సీడ్రస్‌లో ఆకట్టుకున్న చిన్నారులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి ఆసుపత్రిలో బుధవారం వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల చిన్నారులు రకరకాల ఫ్యాన్సీ డ్రస్‌ల్లో అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ షోలో గెలుపొందిన చిన్నారులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి బహు





మతులు అందజేశారు. ఈ నెల 23న జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులకు వెల్‌బేబీ షో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీవైసీఎంవో మేరికుమారి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డీవైపీఎం పీబీ అవినాష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సేవ సెక్రటరీ షాకీరా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## - మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో ఎస్. సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18 :*

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణాకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరు పోరాడాలని మణుగూరు సీఐ ఎస్ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదరద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గంజాయితో పాటు మాదకద్రవ్యాల అక్రమరవాణాను ప్రతిఒక్కరు అడ్డుకోవాలన్నారు. ప్రతి నెల డ్రగ్స్‌రహిత తెలంగాణ కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత మణుగూరు సురక్షాబస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్, గ్రేస్ మిషన్ ఐటీఐ ప్రిన్సిపాల్ హరీష్, గ్రేస్ మిషన్ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



# తుది దశకు చేరుకున్న దాన్యం కొనుగోలు

**24 వేల తొమ్మిది మంది రైతుల నుంచి కొనుగోళ్లు**

**జిల్లాలో 367 కొనుగోలు కేంద్రాలు క్లోజ్**

**రైతుల ఖాతాల్లో 483.69 కోట్ల నిధులు జ మ**

**జిల్లాలో 2,08,487 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

*భువనగిరి ,డిసెంబరు 18 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2024 25 సంవత్సరంలో వానాకాలం పంట దాన్యం కొనుగోళ్లు తుది దశకు చేరుకున్నాయి. పంట కోత దశలో ఎన్నో ఒడుదొడుకులు ఎదురైన సమర్థవంతంగా రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు .జిల్లాలో 377 కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో 2,08,487 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని 24 వేల తొమ్మిది మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. ప్రస్తుతం జిల్లాలో ప్రారంభించిన 372 కొనుగోలు కేంద్రాల్లో 367 కేంద్రాలను క్లోజ్ చేసినట్లు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ జగదీశ్వర్ తెలిపారు. కాగా ఇప్పటివరకు జిల్లాలో 24 వేల 9 మంది రైతుల ఖాతాల్లో సుమారుగా 483.69 కోట్ల నిధులను జమ చేశారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం పంట కాలంలో సుమారుగా 4,511 మెటీరియల్ సన్నధానాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో ఈ సీజన్ లో ఏ ఒక్క రైతు నుంచి బి గ్రేడ్ ధాన్యాన్ని ఖరీదు చేయకపోవడం కాకుండా రెండు లక్షల 3వేల 976 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 2024 25 వానకాలం పంట కాలంలో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాలేదని అధికారులు పేర్కొంటున్నారు .వచ్చిన సన్న ధాన్యం సైతం నేరుగా మిల్లులకే అమ్ముకోవడానికి రైతులు మొగ్గు చూపారు .ఫలితంగా జిల్లాలో కేవలం 4511 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఖరీదు చేసినారు. జిల్లా పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కేంద్రాల ఆధ్వర్యంలో 234 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే వాటిలో 232 కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయడం జరిగిందని, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 16 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే వాటిలో 14 కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయడం జరిగిందని, ఐకెపి ఆధ్వర్యంలో 122 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే వాటిలో 121 కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయడం జరిగినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి .వాస్తవంగా ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో 29 లక్షల 27వేల 620 గన్ని బ్యాగులను దాన్యం కొనుగోళ్లకు ఉపయోగించారు.



# లింగమంతుల జాతర కు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

*ప్రభాతవార్త, సూర్యాపేట*

శ్రీ లింగమంతుల స్వామి జాతర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ఓ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సూర్యాపేట 5 వార్డులోని శ్రీ లింగమంతుల స్వామి దేవాలయాన్ని ఆదనవు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2025 సంవత్సరంలో జరుగు శ్రీ లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 2 తారీఖు దిష్టి పూజ నిర్వహిస్తారని, ఫిబ్రవరి 16, 17, 18, 19 ,20, తేదీలలో జాతర నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు. జాతర ఏర్పాట్ల కొరకు ప్రతి కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని, అధికారులు జాతర సజావుగా నిర్వహించడానికి కావలసిన పనుల అంచనా విలువలను సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జాతర జరుగు అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలని ,పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ గుడి పైన క్రింద ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ పబ్లిక్ ఎటస్టెషన్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో పనిచేసే సిబ్బంది అందరికీ పాసులు ఉండాలని కలెక్టర్ తెలిపారు. వాలంటీర్స్ అందరికీ పోలీస్ అప్రూవల్ కార్డ్స్ ఉండాలని తెలిపారు. దేవాలయం వద్ద ప్రోటోకాల్ కొరకు ఒక అధికారిని నియమించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు వచ్చినప్పుడు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కొరకు ఒక అధికారి నియమించాలని తెలిపారు. డ్రింకింగ్ వాటర్ నిరంతరంగా ప్రజలకు అందేలా ఏర్పాట్లు ఉండాలని డ్రింకింగ్ వాటర్ వద్ద సోప్ పీట్స్ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పరంగా టెంపుల్ ఏరియా , చుట్టూ ఉన్న భూములకు సంబంధించిన మ్యాప్ ను సిద్ధం చేయాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పార్కింగ్, ప్రదేశాలు ఎగ్జిబిషన్ ప్రదేశాలు భోజనాలు చేయు ప్రదేశాలను గూగుల్ స్కెచ్ తయారుచేసి అందించాలని తెలిపారు. గుడి పైన ఏర్పాట్లను దేవాదాయ శాఖ ,గుడి కింద ప్రాంతాలను మున్సిపల్ అధికారులు ఏర్పట్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు గుడి పక్కన గల కోనేరుకు, గుడి చుట్టూ ఉన్న రహదారులకు బారికేట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం పైన జాతర చుట్టుపక్కల రహదారులకు సుందరీకరణ చేయాలని, కోనేరు వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో సెక్యూర్ లైటింగ్ ఉండాలని తెలిపారు. ప్రాంతాలవారీగా ,ప్రదేశాల వారీగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. జాతర జరుగు సమయంలో ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుటకు పారిశుధ్య కార్మికులు పైన దేవాదాయ శాఖ వారు, గుడికి క్రింద మున్సిపల్ మరియు ఎంపీడీవోలు చూడాలన్నారు. జాతర కు వచ్చు అన్ని రహదారులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశీలించి సిద్ధం చేయాలన్నారు. దేవాలయం వద్ద గుడి పైన హెల్త్ క్యాంప్ గుడి క్రింద భాగంలో కూడా ఒక హెల్త్ క్యాంపు ఏర్పాటు , ఎపడమిక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తేలిపారు. దేవాలయానికి, పరిసర ప్రాంతానికి మంచి రంగులు వేయాలని అలాగే గుడి పైన జాతర గుర్తుగా బెలూన్ ప్రదర్శించాలన్నారు. గుడి పైన చలవ పందిళ్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. శ్రీ లింగమంతుల స్వామి జాతర విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకిడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ సులోచన, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఐదవ వార్డు కౌన్సిలర్ భాష, డిఎస్పి రవి, ఈవో కుశలయ్య, ఆలయ పూజారులు శ్రీశైలం ,శ్రీను ,తాసిల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ శ్రీధర్, మిషన్ భగీరథ అధికారులు ఇంట్రా శ్రీనివాస్ ,గ్రిడ్ అధికారి అరుణాకర్ రెడ్డి,్లులు, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



# యాదాద్రి దేవస్థానంలో వైభవంగా సాగుతున్న ధనుర్మాసోత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీయాదగిరిలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం లో ధనుర్మాసోత్స వాలు



అత్యంత వైభవోపేతముగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో ధనుర్మాస ఉత్సవములో భాగంగా 3వ రోజైన బుధవారం ఓంగి యులగళంద.... నిఱైందేలోరెంబావాయ్ పాశురాన్ని వేదపండితులు వివరించారు. లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే గర్వాన్ని విడనాడి ధర్మ మార్గములో నడుస్తూ మంచి వారి సహకారాన్ని తీసుకొని ముందుకు వెళ్ళాలి అని పాశుర సారాంశాన్ని వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో భాగస్వాములయ్యారు. ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అనే నామస్మరణతో యాదగిరీషుడి సన్నిధి మారుమ్రోగింది.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364